APTEL/2008/28200

## భద్రాద్రిలో స్వల్పంగా పెరిగిన నీటిమట్టం

భద్రాద్రి కొత్తగూడెం : భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం స్వల్పంగా పెరుగుతుంది. మూడు రోజుల క్రితం 4,లేదా 5 అడుగుల మేర ప్రవహించి స్వల్పంగా పెరిగిన గోదావరి నీటిమట్టం ఈరోజు ఉదయానికి 11.5 అడుగులు చేరి ప్రవహిస్తోంది. కొన్ని రోజులుగా నీటిమట్టం తక్కువగా ఉండి ప్రవహించిన గోదావరి ఎగువన కురుస్తున్న వర్షాలకు స్వల్పంగా పెరుగుతూ వస్తోంది. గోదావరి ఎగువ ప్రాంతంలో ఉన్న చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు ఎగువన ఉన్న ఛత్తీస్గఢ్ నుంచి వర్షపునీరు రావడంతో తాలిపేరు వద్ద అన్ని గేట్లను వదిలి దిగువన ఉన్న గోదావరి లోనికి నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం 11.5 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం సాయంత్రానికి మరో రెండు అడుగులు వరకు చేరవచ్చు అని సి డబ్ల్యూ సి అధికారులు తెలుపుతున్నారు.

# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం

## అమ్మవారి ఆలయాలకు చెక్కుల పంపిణీ

హైదరాబాద్ : బోనాల పండుగ సందర్భంగా మలక్ పేట నియోజకవర్గం పరిధిలోని అమ్మవారి ఆలయాలకు ఎం ల్ సి షాబీర్ అలీ,మలక్పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల,సైదాబాద్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి మరియు ఎండోమెంట్ అధికారులతో ఆలయ కమిటీ నిర్వాహకులకు చెక్కులను అందజేశారు. బొగ్గులకుంట లోని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 96 అమ్మవారి ఆలయాలకు ఎమ్మెల్యే బలాల రూ. 4కోట్ల విలువ గలా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం బోనాల పండుగను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అన్ని ఆలయాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.మలక్ పేట నియోజక వర్గ ప్రజలంత భక్తి శ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవాలని,భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

సంపుటి: 16 సంచిక : 67 కరీంనగర్ శనివారం, జులై 13, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

## రాష్ట్ర ఆదాయం పెంచే దిశగా సీఎం రేవంత్ అడుగులు



హైదరాబాద్, జూలై 12 : ఐదు శాఖలపై సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఆదాయం రాబట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎవరినీ ఉపేక్షించకుండా పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. ఇకపై ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తానన్న సీఎం.. వార్షిక లక్ష్యం చేరుకోవాలంటే మంత్లీ టార్గెట్ నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఆదాయం తెచ్చిపెట్టే విభాగాలన్నీ వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆదాయం పెరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత విభాగాన్ని అవసరమైతే పునరవ్యవస్థీకరించు కోవాలని, ఆదాయం రాబట్టేందుకు వీలైనన్ని సంస్కరణలు చేపట్టాలని ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, రవాణా విభాగాల అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. జీఎస్టీ ఆదాయం పెంచుకునేలా చర్యలు వెంటనే చేపట్టాలని సీఎం సూచించారు. జీఎస్టీ రాబడి పెంచేందుకు వాణిజ్య పన్నుల శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, పక్కాగా ఆడిటింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. జీఎస్టీ చెల్లింపుల విషయంలో ఎవరినీ ఉపేక్షించకుండా పన్ను వసూలు చేయాలన్నారు. పెట్రోలు, డీజిల్‌పై వ్యాట్ ద్వారా వచ్చే ఆదాయం తగ్గిందని, ప్రత్యామ్నాయంగా ఏవియేషన్ ఇంధనంపై ఉన్న పన్నును సవరించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.

## బీఆర్ఎస్‌ను వీడనున్న ఎమ్మెల్యేలు

# కొనసాగనున్న ఫిరాయింపుల పర్వం.?

హైదరాబాద్, జూలై 12 : తెలంగాణలో బీఆర్ఎస్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇవాళ కాంగ్రెస్‌లోకి రాజేందర్‌నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేరనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తిరుమల దర్శనానికి వెళ్లిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఈరోజు తిరుపతి నుంచి నేరుగా సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లనున్నట్లు సమాచారం. సాయంత్రం 7 గంటలకు మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ముఖ్యనేతలతో ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు జోరుగా చర్చ జరుగుతోంది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయినప్పటి నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు జంపింగ్ లకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో చాలా మంది హస్తం గూటికి చేరేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి ఆరు మంది ఎమ్మెల్యేలు చేరిపోయారు. దీనిపై బీఆర్ఎస్ గట్టిగానే పోరాటం చేస్తోంది. స్పీకర్ కు లేఖలు రాస్తూ, న్యాయస్థానాలను కూడా ఆశ్రయిస్తోంది. అయినప్పటికీ ఫిరాయింపుల పర్వం ఆగడం లేదు. ఇదిలా ఉంటే కాంగ్రెస్?లో పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయంటూ గాంధీభవన్ నుంచి లీకులు ఇస్తున్నారు ఆ పార్టీ నేతలు. ఈ నేపథ్యంలో రాజకీయంగా పెద్ద చర్చే జరుగుతోంది. కాంగ్రెస్ లో చేరే వారి జాబితాలో ముందుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో పాటూ మరో ఐదు మంది ఉన్నారు. కుత్బుల్లా పూర్ నుంచి కెపి. వివేకానంద, ఎల్బీనగర్ నుంచి సుధీర్ రెడ్డి, శేరిలింగం పల్లి నుంచి కమ్మ సామాజికవర్గానికి చెందిన కీలక నేత ఆరికె పూడి గాంధీ కూడా కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ మధ్యకాలంలో ఈయన పార్టీ అధికారిక కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు. వీరితో పాటూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, కూకట్ పల్లి నుంచి మాధవరం కృష్ణా రావు హస్తం పార్టీలో చేరేందుకు సిద్దంగా ఉన్నట్లు సమాచారం. గతంలో ఆరు మంది ఎమ్మెల్సీలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ కు గడ్డుపరిస్థితులు తప్పడం లేదని తెలుస్తోంది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ ఏడుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వారిలో కొందరు గత లోక్ సభ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలయ్యారు. అయితే ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే ఉన్నారు దానం నాగేందర్. ఇక భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి లాంటి కీలక నేతలు కూడా కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోవడంతో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలినట్లయింది. అలాగే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కూడా బీఆర్ఎస్ ను వీడారు. దీంతో సీనియర్ నేతలంతా కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడంతో బీఆర్ఎస్ క్యాడర్ క్రమంగా బలహీనపడుతున్నట్లు కనిపిస్తోంది. ఇదిలా ఉంటే మొన్న జరిగిన వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీని వీడి వెళ్లిన వారందరూ తిరిగి ఈ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. దీంతో మరికొంత మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలకు ఊతం ఇచ్చినట్లయింది. ఈ వ్యాఖ్యలు చేసి వారం కూడా కాకుండానే ఆరు మంది ఎమ్మెల్యేలు కారు దిగి కాంగ్రెస్ లోచేరుతున్నారంటే ఇది రాజకీయంగా పెను సంచలనమనే చెప్పాలి. ఈ పరిస్థితి ఇంతటితో ఆగుతుందా లేక మరికొన్ని రోజులు కొనసాగుతుందా తెలియాలంటే వేచిచూడాలి.

## గత ప్రభుత్వ నిర్లక్ష్యం ఉద్యోగుల పాలిట శాపంగా మారింది - మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్ జూలై 12 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : గత ప్రభుత్వ నిర్లక్ష్యం ఉద్యోగుల పాలిట శాపంగా మారింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ అన్నారు రెడ్డిలిఆర్ బీ ఉద్యోగుల సర్వీస్ రూల్స్ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తనన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. తెలిపారు శుక్రవారం హైదరాబాద్, ఎర్రమంజిల్ లోని ఆర్ బీ ఈఎన్సీ కార్యాలయంలో ఆర్ బీ శాఖకు సంబంధించి వివిధ ఉద్యోగ సంఘాలతో భేటీ అయిన మంత్రి.. వారి సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కరించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం పదేండ్ల పాటు ఉద్యోగుల సమస్యలపై దృష్టిపెట్టకుండా.. ఇష్టారాజ్యంగా వ్యవహరించిందని.. నచ్చిన వారికి నజరానాలు.. అన్నట్టు తమకు అనుకూలంగా ఉన్నవారికే ప్రమోషన్లు, ట్రాన్స్ ఫర్లు చేసి ఉద్యోగుల మధ్య ఐక్యతకు విఘాతం కలిగించిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శాస్త్రీయత లేని వారి విధానాలు.. ఇవ్వాల ఆర్ అండ్ బీ డిపార్ట్ మెంట్ లో కొత్త సమస్యలను తెచ్చిపెట్టాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబంలా కలిసి పనిచేయాల్సిన డిపార్ట్ మెంట్ లో రిక్రూట్ మెంట్ కు ఒక యూనియన్ ఏర్పడేలా చేయడం బాధకరమని మంత్రి అన్నారు. అయితే, కొంత సమయం పట్టినా.. మీరంత కూర్చొని ఏకాభిప్రాయానికి వస్తే ఈ సమస్యలన్నీ సులువుగానే పరిష్కరించుకోవచ్చని మంత్రి ఉద్యోగులకు చెప్పారు. జోనల్ సమస్యలు, సీనియారిటీ ఇబ్బందులు, సర్వీస్ రూల్స్ అమెండ్ మెంట్ వంటి అంశాలపై ఒక క్లారిటీ తీసుకువచ్చి ప్రమోషన్, ట్రాన్స్ ఫర్ల పై ఒక నిర్ణయం తీసుకుందామని చెప్పారు. ఒక యూనివర్సల్ నిర్ణయం తీసుకున్నప్పుడు ఒకరిద్దరికి ఇబ్బంది వచ్చినా మిగితావారికి న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం, ఆర్ బీ డిపార్ట్ మెంట్ గత పదేండ్లలో పురోగతి లేక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఉందని.. మనమంతా కష్టపడి రాష్ట్ర ప్రజల్లో డిపార్ట్ మెంట్ పట్ల ఒక సానుకూల ధృక్పథాన్ని కలిగించాలని ఉద్యోగులను కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనాలు, కలెక్టరేట్లు, ఎమ్మెల్యేలు, మంత్రుల నివాస భవనాల నిర్మాణం చేపట్టడంతో పాటు తెలంగాణను ప్రపంచం పటంలో నిలబెట్టే ఆర్ఆర్ఆర్ (రీజినల్ రింగ్ రోడ్డు) నిర్మాణం జరగుతుందని మీరంతా రోజుకో గంట ఎక్కువ కష్టపడి పనిచేస్తే ప్రజల మన్ననలు పొందవచ్చని మంత్రి ఉద్యోగులతో అన్నారు. ఇప్పటికే నాలుగైదు మండలాలకో ఏఈ ఉన్నారని.. మనం రిక్రూట్ మెంట్ పెంచితే క్షేత్రస్థాయిలో పనుల్లో నాణ్యత పెరుగుతుందని అందుకోసం తక్షణం ఇప్పటికే కొనసాగుతున్న 196 మంది ఏఈఈ/ఏఈ ల నియామక ప్రక్రియ కొద్ది రోజుల్లో పూర్తవుతుందని, మిగితా ఖాళీలను గుర్తించి టీఎస్పీఎస్సీకి పంపేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు ఉద్యోగ సంఘాల నాయకులు బాలాప్రసాద్, మహేందర్, శశిధర్, సీతారామయ్య, సురేందర్, మనోహర్, విజయ శంకర్, బాలగంగాధర్ శాస్త్రీ, హన్మంతరావు, సత్యనారాయణ, రామ్ మోహన్ తదితరులు మంత్రికి తమ సమస్యలను వివరించారు. ఈ సమావేశంలో ఆర్ బీ స్పెషల్ సెక్రటరీ శ్రీమతి దాసరి హరిచందన, ఈఎన్ సి గణపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీఈ మోహన్ నాయక్, రాజేశ్వర్ రెడ్డి, లింగారెడ్డి, పుల్లదాస్, రాజేంద్ర నాయక్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు..

## పడకేసిన పట్నం.. వణికిపోతున్న పల్లె.. సీజనల్ వ్యాధుల విజృంభణ




హైదరాబాద్, జూలై 12 : వర్షాకాలం మొదలైంది అంటే సీజనల్ వ్యాధులకి వెల్కమ్ చెప్తూ ఉంటాయి.. ప్రతి ఇంట్లో జ్వరము దగ్గు జలుబు వంటి వైరల్ జ్వరాలతో జనాలను పట్టి పీడిస్తుంటాయి. ఇప్పటికే వ్యాధుల భారిన పడిన వారు ఆసుపత్రుల్లో క్యూ కడుతున్నారు. పిల్లలు, వృద్ధులు, గర్భిణీ మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. జ్వరం, గొంతు నొప్పి, వాంతులతో ఆసుపత్రుల్లో చేరుతున్నారు. ఏ హస్పిటల్‌లో తొంగి చూసిన రోగుల క్యూ లైన్ కనిపిస్తుంది. ఈసారి డెంగీ దండెత్తుతోంది. రాష్ట్రంలో చాలా ఆస్పత్రిలో వైరల్ ఫీవర్స్ తో వచ్చే రోగులే కనబడుతున్నారు. ఇక హైదరబాద్‌లో కూడా వీటి ప్రభావం అధికంగానే ఉంది. పది రోజులుగా ఈ కేసులు మరింత పెరుగుతున్నాయి. హైదరాబాద్‌లో అపరిశుభ్ర వాతావరణం నెలకొనడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో డెంగీ కేసులు ఎక్కువవుతున్నాయి. అయితే గతంతో పోలిస్తే డెంగ్యూ కేసులు కాస్త తక్కువ ఉన్నాయని వైద్య శాఖ గణాంకాలు చెబుతున్నాయి. 2023 జూన్ మాసంలో 284 కేసులు నమోదు కాగా%ా% 2024 జూన్ లో 263 కేసులు నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. హైద్రాబాదు నగర శివారులో చేవెళ్ల మండలం చన్వెల్లిలో డెంగ్యూ సోకి ఒక బాలుడు మృతి చెందగా.. మరో బాలుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఏజెన్సీ ఏరియాల్లో తీవ్రత ఇంకా ఎక్కువగా ఉంది. ఆస్పత్రుల్లో క్యూ లైన్లు చూస్తే.. పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక డెంగీ రోగిని కుట్టిన దోమ ఆరోగ్యవంతమైన వ్యక్తిని కుడితే అతడికి డెంగీ వచ్చే ప్రమాదముంది. ఈ దోమకు మనిషి రక్తమే ఆహారం. డెంగీ దోమ పగటి పూట మాత్రమే కుడుతుంది. డెంగీ వచ్చిన రోగిలో ఒక్కసారిగా బీపీ తగ్గిపోతుంది. విష జ్వరం తీవ్రంగా మారి ప్లేట్‌లెట్స్ తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఇక బయటకు వెళ్లేటప్పుడు ఫుల్ సైజ్ దుస్తులు వేసుకోవాలి. అయితే ప్రైవేట్ ఆస్పత్రులలో ప్లేట్లెట్లు తగ్గాయని లక్షలకు లక్షలు వసూలు చేస్తూ ప్లేట్ లెట్స్ ఎక్కించే ప్రయత్నం చేస్తారు. కాబట్టి తప్పనిసరిగా 20 వేలకు తక్కువగా ఉన్నప్పుడు మాత్రమే ప్లేట్లెట్స్ ఎక్కించుకునే అవసరం ఉంటుంది. లేకపోతే డెంగీ జ్వరం తగ్గిన తర్వాత ప్లేట్ లెట్స్ సంఖ్య పెరిగే స్వభావం ఉంటుంది. వర్షాకాలంలో ఇంటి చుట్టూ పరిశుభ్రమైన వాతావరణాన్ని మెయింటైన్ చేయాలి లేకపోతే రోగాల బారిన పడే ప్రమాదం ఉంటుంది. చిన్న చిన్న విషయాలలో కూడా జాగ్రత్తలు పాటించకపోతే దోమల బెడద పెరిగి వ్యాధుల బారిన పడతారు. అందుకే ఇంటిపై ఉండే ట్యాంకులకు మూతలు పెట్టాలి. ఫ్లవర్ వాజ్, కూలర్ నీళ్ళను నిత్యం మార్చాలి. కాలనీ, ఇళ్లలో నిల్వ ఉండే గుంతులను పూడ్చాలని డాక్టర్లు సూచిస్తున్నారు. మరోవైపు ఎటువంటి వ్యాధులకైన ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని పరీక్షలు చేసి ట్రీట్మెంట్ అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వ వైద్యులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆసుపత్రులను అప్రమత్తం చేసి సీజనల్ వ్యాధులని అరికట్టేందుకు సన్నద్ధం అయిందని చెబుతున్నారు.

## బీఆర్ఎస్‌లో విలువ ఉండదు'.. ఎమ్మెల్యే దానం నాగేందర్

హైదరాబాద్, జూలై 12 : ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వాక్యాలు చేశారు. త్వరలో బీఆర్ఎస్ ఎల్పీ కాంగ్రెస్‌లో విలీనం కాబోతుందన్నారు. ఇక ఆ పార్టీలో మిగిలేది నలుగురు ఎమ్మెల్యేలు మాత్రమే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదర్శ్ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో హిమాయత్ నగర్ డివిజన్?కు సంబంధించిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కేటీఆర్ కార్పొరేట్ కంపెనీ లాగా నడిపారని విమర్శించారు. కేసీఆర్‌ను కలవాలంటే ఎమ్మెల్యేలకు అపాయిట్మెంట్ కూడా దొరికేది కాదని ఆరోపించారు. ఒకవేళ దొరికినా.. గంటల తరబడి వైట్ చేయించేవారన్నారు. కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఉంటుందని చెప్పారు. అందుకే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని వివరించారు. బీఆర్ఎస్‌పై నమ్మకం లేకనే ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యేలను పురుగుల్లా చూసేవారన్నారు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్. అందుకే విలువ లేని చోట ఉండలేక కాంగ్రెస్‌లో చేరుతున్నారని చెప్పారు. కాంగ్రెస్‌లో అందరికి విలువ ఉంటుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎమ్మెల్యేలకు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఉండేదని గుర్తు చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి: కిషన్ రెడ్డి



హైదరాబాద్, జూలై 12 : లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ బీజేపీ అసాధారణ విజయం సాధించిందని కేంద్ర మంత్రి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జి కిషన్‌రెడ్డి అన్నారు. 8 ఎంపీ స్థానాలు గెలుచుకోవడంతో పాటు 35శాతం ఓటు బ్యాంక్ సాధించినట్టు చెప్పారు. 46 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ ఫస్ట్‌ప్లేస్‌లో నిలవగా, 44చోట్ల రెండోస్థానంలో ఉందన్నారు. పదేళ్ల అధికారం ఉన్న బీఆర్ఎస్ మూడు అసెంబ్లీ స్థానాల్లో మాత్రమే ఫస్ట్‌ప్లేస్‌లో ఉందన్నారు. కాంగ్రెస్ అయితే ఐదు నెలల్లోనే ప్రజా విశ్వాసం కోల్పోయిందన్నారు కిషన్‌రెడ్డి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రసాదన్, బండి సంజయ్ కుమార్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్యవర్గం, పార్టీ సీనియర్ నాయకులు హాజరయ్యారు. కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసినా మంచి ఫలితాలను బీజేపీ సాధించిందని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్ బీజేపీ ప్రభుత్వమే అన్నారు. ఐదే ఐదు నెలల్లో 14శాతం నుంచి 35శాతానికి ఓట్ షేర్‌ను పెంచుకున్నట్టు చెప్పారు. ఏ రాష్ట్రంలోనూ ఏ పార్టీకీ ఈ స్థాయిలో ఓటు శాతం పెరగలేదన్నారు కిషన్‌రెడ్డి. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల నుంచి మున్సిపాలిటీల వరకు అన్ని స్థానాల్లో బీజేపీ కైవసం చేసుకోవాలన్నారు. ఇక పార్టీ ఫిరాయింపులపై ఆనాడు బీఆర్ఎస్ చేసిందే.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తుందన్నారు కిషన్‌రెడ్డి. రెండు పార్టీల డీఎన్ఏ ఒక్కటే అన్న కిషన్ రెడ్డి, దొందూ దొందే అంటూ సెటైర్లు పేల్చారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను భూస్థాపితం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# తెలంగాణ నుండి ఫోకస్

తెలుగు దినపత్రిక

శనివారం, జులై 13, 2024


# జమ్మూలో ఏం జరుగుతోంది

జమ్ము మళ్లీ నెత్తురోడుతోంది. లోయలో మళ్లీ అలజడి పెరుగుతోంది. గన్‌లు మళ్లీ గ్యాప్ లేకుండా గర్జిస్తున్నాయి. మృతుల సంఖ్య పెరుగుతోంది. ఇంతకీ జమ్మూలో ఏం జరుగుతోంది.. ? ఒక్కసారిగా ఈ వరుస దాడులు పెరగడానికి రీజన్ ఏంటి ? మే 4.. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కాన్వాయ్‌పై దాడి.. ఎంఈ సోల్జర్ విక్కి పహాడే మృతి.జూన్ 9.. రాయిసీలో భక్తుల బస్సులపై దాడి.. 9 మంది మృతి.. 42 మందికి గాయాలు.జూన్ 11.. బదేర్‌వాహ్‌లో దాడి.. ఐదుగురు జవాన్లు, ఓ పోలీసాఫిసర్‌కు గాయాలు. జూన్ 12.. దోడాలోని టెంపరరీ ఆపరేటింగ్ బేస్‌పై దాడి.. ఓస్పెషల్ ఫోర్సెస్ కమాండోకు తీవ్రగాయాలు.. ఓ ఉగ్రవాది మృతి.జూన్ 26.. దోడాలో ఎన్‌కౌంటర్.. ముగ్గురు జైషే ఇ మహ్మద్ టెర్రరిస్టుల ఏరివేత.ఈ లెక్కలు మొత్తం జమ్ము కశ్మీర్‌కు సంబంధించినవి కావు. జస్ట్ జమ్ములో మాత్రమే ఉగ్రవాదులు సృష్టించిన నరమేధం ఇది. నిజానికి ముందు జమ్ములో ఎక్కువగా ఉగ్రదాడులు జరిగేవి. కానీ ఇప్పుడు జమ్ములో ఎక్కువగా అలజడి సృష్టిస్తున్నారు ఉగ్రవాదులు. దారుణమైన విషయం ఏమిటంటే.. ఒకానొక సమయంలో మూడు రోజుల్లో మూడు దాడులు చేశారు ఉగ్రవాదులు. దీంతో ఔఎం రంగంలోకి దిగింది.. ఇన్వెస్టిగేషన్ ప్రారంభించింది. కానీ.. ఈ దాడులు ఆగలేదు. మళ్లీ 24 గంటల తేడాతో మళ్లీ పలుచోట్ల ఉగ్రవాదుల అలజడి. గత ఆదివారం రాజౌరీలోని ఆర్మీ క్యాంప్‌పై దాడి.. ఓ సోల్జర్ మృతి. ఇది జరిగిన గంటల్లోనే కుల్గాం డిస్ట్రిక్ట్‌లో జరిగిన సపరేట్ ఎన్‌కౌంటర్స్‌లో ఆరుగురు టెర్రరిస్టులను మట్టుపెట్టింది ఆర్మీ. కానీ.. ఆ కాల్పుల్లో ఇద్దరు సోల్జర్స్ కూడా మృతి చెందారు. ఇది జరిగిన తర్వాత ఆర్మీ కాన్వాయ్‌పై దాడి చేశారు. ఐదుగురు జవాన్లు మృతి చెందారు.. ఆరుగురికి గాయాలయ్యాయి.నిజానికి ఇది చాలా సీరియస్ విషయం. ఒక్కసారిగా దాడులు ఎలా పెరిగాయి ? ఉగ్రవాదులు ఎలా సరిహద్దులను దాటి వచ్చారు ? వారికి ఎవరు షెల్టర్ ఇస్తున్నారు? స్థానికంగా సహాయం అందుతుందా ? ఆర్మీ వెహికల్స్ రూట్ మ్యాప్ ఎలా తెలుస్తుంది ? గెరిల్లా వార్ ఫేర్‌లో అంత ఎక్స్‌పర్ట్స్‌గా ఎలా మారారు ? కమాండో తరహా శిక్షణ ఎవరిచ్చారు ? అన్ని ప్రశ్నలే.. అయితే ఈ ప్రశ్నల పరంపర ఇక్కడితో ఆగడం లేదు. ఇప్పుడే ఈ దాడులు ఎందుకు చేస్తున్నారు ? ఈ దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు ? ఇది ఏదైనా డైవర్షన్ ప్లానా ? ఆర్మీ అటెన్షన్ జమ్ముకు డైవర్ట్ చేసి ఇంకేదైనా పెద్దగా ప్లాన్ చేస్తున్నారా ? అనే ప్రశ్నలు ఇప్పుడు బుర్రను తొలిచేస్తున్నాయి.నిజానికి ఉగ్రవాదులు రాటు తేలారు. వారిని ఉగ్రవాదులు అనేకంటే.. స్పెషల్ ఫోర్స్ కమాండో ఎంత ట్రైనింగ్‌తో ఉంటారో.. అలా ఉగ్రవాదుల వ్యూహాలు ఉన్నాయని చెబుతున్నారు ఆర్మీ అధికారులు. జంగిల్ వార్ ఫేర్‌తో పాటు అత్యాధునిక ఆయుధాలను ఉపయోగిస్తున్నట్టు గుర్తిస్తున్నారు. దాడి చేయడం వెంటనే అడవుల్లోకి పారిపోవడం.. వారిని వేటాడటానికి వచ్చిన సైనికులను ట్రాప్ చేసి చంపేసే ఎత్తుగడలు కనిపిస్తున్నాయి. కథువాలో జరిగిన దాడిని చూస్తే ఇది అర్థమవుతోంది. మొదట ఆర్మీ కాన్వాయ్‌లోని డ్రైవర్‌ను టార్గెట్ చేసుకున్నారు. ఆ తర్వాత వెంటనే గ్రనైడ్ వేశారు.. దీని నుంచి తెరుకునే లోపే కాల్పులు ప్రారంభించారు. దీంతో బలగాలకు రియాక్ట్ అయ్యే టైమ్ కూడా దొరకలేదు. ఆ వెంటనే మళ్లీ అడవుల్లోకి పారిపోయారు.కాబట్టి వీరికి పాకిస్థాన్‌లో హైలెవల్‌లో ట్రైనింగ్ ఇచ్చినట్టు క్లియర్ కట్‌గా తెలిసిపోతుందంటున్నారు ఆర్మీ అధికారులు. అంతేకాదు జమ్ము కశ్మీర్ ప్రశాంతంగా ఉండటం దాయాది దేశానికి ఇష్టం లేనట్టు క్లియర్ కట్‌గా అర్థమవుతోంది. ప్రస్తుతంఇండియా గ్రోత్ రేట్ రోజురోజుకు పెరుగుతోంది. దీంతో ఇండియా అన్ని విషయాల్లో ఇంకా సక్సెస్ కాలేదు. దానికి జమ్మునే బెస్ట్ ఎగ్జాంపుల్ అని చెప్పకనే చెబుతున్నారు టెర్రరిస్టులు. అంతేకాదు జమ్ముకశ్మీర్‌లో త్వరలో ఎన్నికలు నిర్వహించాలని చూస్తోంది కేంద్రం. లేటెస్ట్‌గా ప్రధాని మోడీ లోక్‌సభలో కూడా అనౌన్స్ చేశారు. త్వరలో కశ్మీర్‌లో ఎలక్షన్స్ నిర్వహించి తీరుతామని.. ఈ విషయం ఉగ్రసంస్థలకు అస్సలు మింగుడు పడటం లేదు. అందుకే ఇంకా వేమున్నామని తమ అస్థిత్వాన్ని చాటుతున్నారు.మరి కేంద్రం వద్ద ఉన్న యాక్షన్ ప్లాన్ ఏంటి ? ఎలాంటి చర్యలు తీసుకోబోతుంది ? ఈ ప్రశ్నకు తమ వద్ద సమాధానం ఉంది కానీ.. ప్రత్యేక కారణాల వల్ల బయటికి చెప్పలేమంటున్నారు ఆర్మీ అధికారులు. అయితే రెండు విషయాలపై ఆర్మీ ఫోకస్ చేసినట్టు కనిపిస్తోంది. అడవుల్లో నక్కి.. దాడులు చేస్తున్న ఉగ్రవాదులను ఏరివేయడం ఫస్ట్ చాయిస్ కాగా.. ఈ మధ్య యాక్టివ్ అయిన ఉగ్ర నెట్‌వర్క్‌ని కట్ చేయడం సెకండ్ చాయిస్‌లా కనిపిస్తోంది.

# పదవి పోయింది.. అప్పులే మిగిలాయి

## నాలుగేళ్లుగా ఎదురు చూపులు




కరీంనగర్ : 'నాపై నమ్మకం ఉంచి సర్పంచ్‌గా గెలిపించారు.. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేద్దామని లక్ష్యంగా పెట్టుకున్నా.. లక్షల రూపాయలు అప్పుచేసి అభివృద్ధి పనులు పూర్తి చేశా.. ఇప్పుడు పదవీ కాలం ముగిసిపోయింది. అయినా చేసిన పనులకు సంబంధించిన బిల్లులు మాత్రం రాలేదు. అప్పులిచ్చిన వారు ప్రతిరోజు ఇంటికి వచ్చి డబ్బులడుగుతున్నారు. వారికి డబ్బు ఎప్పుడిస్తామో కూడా చెప్పలేని పరిస్థితి ఉన్నది'. ఇదీ తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ రావుల రమేశ్ ఆవేదన.. ఇది ఒక రావుల రమేశ్‌కు మాత్రమే పరిమితమైన ఆవేదన కాదు.. జిల్లాలోని 313 గ్రామపంచాయతీల సర్పంచ్‌ల అందరి ఆవేదన. ఏ సర్పంచ్‌ను ప్రశ్నించినా ఇదే గోడు వినిపిస్తున్నారు. ప్రభుత్వం ఎప్పుడు కరుణిస్తుందో, ఎప్పుడు బిల్లులు చేతికి వస్తాయో, ఎప్పుడు అప్పులు తీర్చుతామో అంటూ మాజీ సర్పంచ్‌లందరూ ఆశగా ఎదురుచూస్తున్నారు. సర్పంచ్‌లుగా ప్రజలు గెలిపించినందుకు తమ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తమదైన ముద్ర వేసుకోవాలని అవకాశం లభిస్తే మళ్ళీ పోటీచేసి గెలుపొందాలని ఆశించి సర్పంచ్‌లందరూ తమ వద్ద ఉన్న డబ్బే కాకుండా అప్పుచేసి మరీ వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. ఇదిగో వస్తున్నాయ్... అదిగో వస్తున్నాయ్ అని అధికారులు అంటుంటే రాకుండా ఎక్కడ పోతాయిలే అనే ధీమాతో పనులు పూర్తి చేశారు. నిధులైతే విడుదల కాలేదు కానీ పదవీకాలం మాత్రం పూర్తయింది. చేసిన పనుల అప్పుల భారంతో సర్పంచ్‌లందరూ పదవీ విరమణ చేశారు. కరీంనగర్ రూరల్ మండలంలోని 17 గ్రామపంచాయతీల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి 1.18 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ పనులు చేసిన మాజీ సర్పంచులు, కాంట్రాక్టర్లు ఇబ్బందులకు గురవుతున్నారు. జనరల్ ఫండ్, ఈజీఎస్ నిధులు, ఇతర నిధులతో పనులు చేసి ఎంబీ రికార్డు అయి మూడు, నాలుగేళ్ళ అవుతున్నా ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయలేదు. చామనపల్లిలో లక్ష, చర్లభూత్కూర్‌లో 7,56,663, దుబ్బపల్లిలో 2,87,014, ఎలబోతారంలో 6,83,000, ఫకీర్‌పేటలో 92,000, గోపాల్‌పూర్‌లో 5,15,091, ఇరుకుల్లలో 5,77,153, జూబ్లీనగర్‌లో 4,15,000, మందుపల్లిలో 4,00,000, ముగ్దుంపూర్‌లో 12,28,767, నగునూర్‌లో 55,91,12, నల్లగుంటపల్లిలో 1,95,880, తహెర్‌కొండాపూర్‌లో 1,20,450 రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం మంజూరు చేయక పోవడంతో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. గన్నేరువరం మండలంలోని 14 గ్రామాల మాజీ సర్పంచులకు 1.83 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. గన్నేరువరంలో మన ఊరు..మన బడికి సంబంధించిన 15 లక్షలు, ఇతర నిధులు 7 లక్షలు, పారువెల్లలో మన ఊరు..మన బడికి సబంధించిన 2 లక్షలు, మైలారంలో 4 లక్షలు, సీసీ రోడ్లకు 20 లక్షలు, జీపీఫండ్స్‌కు 2.50 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. సాంబయ్యపల్లిలో ఎంపీటీసీ ఫండ్స్ మూడు లక్షలు, జీపీ ఫండ్ 3.5 లక్షలు, సీసీ రోడ్లు 10 లక్షలు, యాస్వాడలో క్రీడాప్రాంగణానికి సంబంధించిన లక్షా 70 వేలు బిల్లులు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. చొక్కారావుపల్లిలో జీపీ ఫండ్ లక్ష, ఈజీఎస్ ఫండ్ లక్ష, మాదాపూర్‌లో జీపీ ఫండ్స్ ఏడు లక్షలు, సీసీ రోడ్ లక్ష, జంగపల్లిలో మహిళా సంఘ భవనం మూడు లక్షలు, జీపీ ఫండ్స్ 3 లక్షల 50వేలు, మన ఊరు మన బడి 3 లక్షలు, ఎమ్మెల్యేస్పెషల్ ఫండ్స్ 6 లక్షలు, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ 4 లక్షలు, పీచుపల్లిలో రెడ్డి కమ్యూనిటీహాల్, సీసీ రోడ్లు, జీపీ ఫండ్స్‌కు సంబంధించి 23.6 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. గునుకుల కొండాపూర్‌లో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన రెండు లక్షలు, చీమలకుంటపల్లిలో సీసీరోడ్లు, ఇతర పనులకు సంబంధించిన 8.7 లక్షలు, గుండ్లపల్లిలో రైతు వేదికకు సంబంధించిన ఆరు లక్షలు, కాసీంపేటలో ఈజీఎస్ 10 లక్షలు, జీపీఫండ్ 15 లక్షలు, ఓపెన్‌జిమ్, వైకుంఠధామం 7 లక్షలు, చాకలివానిపల్లిలో సీసీ రోడ్లు, ఇతర పనులకు సంబంధించి లక్షా 70వేల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. శంకరపట్నం మండలంలోని 24 గ్రామపంచాయతీలకు సంబందించిన 1,34,82,484 రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో కేశవపట్నం గ్రామ పంచాయతీలోనే 23 లక్షల పనులు పూర్తిచేసి బిల్లులు చెల్లించాల్సి ఉంది.

# అభివృద్ధి మాటున చీకటి!

## మూణ్నాళ్ల ముచ్చటగా సెంట్రల్ లైటింగ్

## 'బూడిదలో పోసిన పన్నీరు'లా నిధులు




వెంకటాపూర్(రామప్ప), జూల 12 : రామప్ప దేవా లయం అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారింది. యునెస్కో గుర్తింపు పొంది నాలుగేళ్లవుతున్నా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉంది. ఎలాంటి పురోగతి ఇక్కడ కనిపించడం లేదు. ఆలయంలో అభివృద్ధి అనే ది ముందుకు సాగడం లేదు. ముఖ్యంగా రూ. కోటి వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ మూ ణ్నాళ్ల ముచ్చటగానే మిగిలి పోయింది. ప్రధాన ఆర్చ్ నుంచి దేవాలయం వరకు 400 మీటర్ల డబుల్ సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఈరోడ్డుపై సెంట్రల్ లైటింగ్ సిస్టమ్స్‌ను 2020 ఫిబ్రవరి 22న ప్రారంభిం చారు. అందులో 43 లైట్లను ఏర్పాటు చేశారు. అయి తే.. అవి మూడునెలలు పనిచేశాయి. ఆ విద్యుద్దీపాల వెలుగులు రామప్పలో కాంతులు నింపాయి. ఆతర్వాత అవి పని చేయకుండాపోయాయి. మరమ్మతులు చేయాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. దీంతో రామప్ప ఆలయ పరిసరాల్లో చీకట్లు అలుము కున్నాయి. నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా వాటిని వెలిగించాలన్న ఆలోచన అధికారులకు తట్టడంలేదు. అభివృద్ధి మాట దేవుడెరుగు.. కనీసం లైట్లను పునరుద్ధరించాలనే ఉద్దేశం వారికి కలగడం లేదు. డబుల్ రోడ్డు కూడా గత వర్షాకాలంలో 400 మీటర్లమేర మధ్యలో తెగిపోయింది. దీంతో స్థానిక ప్రజలే మొరం పోశారు. అయినా అధికారులకు చలనం రాకపోవడం పట్ల పర్యాటకులు, గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రామప్పకు కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తామని చెబుతున్న పాలకులు కూడా పట్టించుకోవడం లేదని అంటున్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో పర్యాటకులను ఆకట్టుకునేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి రామప్ప దేవాలయంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కానీ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా అవన్నీ నిర్వీర్యమవుతున్నాయనే విమర్శలు వస్తున్నా యి. కాంట్రాక్టు పనులు ముగిసిన వెంటనే అభివృద్ధి పనులను స్వాధీనం చేసుకున్న అధికారులు.. వాటి పర్యవేక్షణను గాలికొదిలేస్తున్నారని తెలుస్తోంది.

# అందరూ రాజ్యాంగ రక్షకులే, కానీ...

మొత్తానికి అన్ని పార్లమెంటరీ పార్టీల వారూ, రాజ్యాంగం పట్ల తమకున్న విధేయతని గొంతెత్తి చాటుకుంటున్నారు. మోదీ అయితే, కొత్త పార్లమెంటులో, రాజ్యాంగం పుస్తకం ముందు వంగి నమస్కరించడం తెలిసిందే. రాహుల్‌గాంధీ చేతిలో మత గ్రంథం పట్టుకున్నట్టు రాజ్యాంగం పుస్తకాన్ని చేత్తో పట్టుకుని ఊపుతూ కనబడ్డ దృశ్యం కూడా తెలిసిందే. ఇంతకీ, ఆ రాజ్యాంగం ఏమి చెపుతుందో, దేశంలోని కోట్లమంది శ్రామిక ప్రజల ప్రయోజనాల దృష్టితో చూడాలి. కొంచెం తేలికైన మాటల్లో చెప్పుకోవాలంటే, రాజ్యాంగం అనేది ప్రభుత్వమూ పౌరులూ అనుసరించాల్సిన నియమావళి. పౌరులకూ, ప్రభుత్వానికీ వున్న హక్కులేమిటో, విధులేమిటో వివరించే సూత్రాల పత్రం అది. పౌరులు అనేవాళ్ళు ఏ దేశంలో అయినా, మూసపోసినట్టు ఒకే రకమైన పరిస్తితులలో వుండరు. వేరు వేరు వర్గాలుగా వుంటారు. అయితే, ప్రభుత్వం అనేది అన్ని వర్గాల పౌరులకూ ప్రతినిధిగా వుంటుందా? అలాంటప్పుడు రాజ్యాంగం మాత్రం అన్ని వర్గాల ప్రయోజనాలనూ కాపాడుతుందా? ఈ విషయాలు తెలియాలంటే, భారత రాజ్యాంగం ఎలా తయారైందో చూడాలి. భారత రాజ్యాంగాన్ని తయారు చేయించినదీ, ఆమోదించినదీ రాజ్యాంగ సభ. అంటే, ఆ నాటి పార్లమెంటులాంటిది. కానీ, ఆ సభలోని సభ్యులు, ఇప్పటిలాగా, దేశంలోని ఓటు హక్కువున్న పౌరులందరూ ఓట్లు వెయ్యగా ఎన్నికైనవాళ్ళు కాదు. జనాభాలో నాలుగో వంతు మందికి మాత్రమే వుండిన ఓటు హక్కు ద్వారా, స్తానిక శాసనసభలకు ఎన్నికైన వాళ్ళు మాత్రమే ఓటు వెయ్యగా రాజ్యాంగ సభ్యులయ్యారు. నేరుగా ఎన్నిక కానివారే కాక, ఏ రకమైన ఎన్నికా లేకుండానే, రాజాస్తానాల ప్రతినిధులు 96 మంది (మొత్తం సభ్యుల్లో పావు వంతు మంది) కూడా కూచుని, రాజ్యాంగాన్ని ఆమోదించారు. అంటే, ఈ రాజ్యాంగం దేశ ప్రజలంతా ఓట్లు వెయ్యగా కలిసి ఏర్పర్చుకున్నది కాదుబీ భారతదేశపు పాలక వర్గాలు తయారు చేయించుకున్నది మాత్రమే! కానీ, 'భారత ప్రజలమైన మేము...' అని రాజ్యాంగంలోని మొట్టమొదటి వాక్యం మొదలవుతుంది. రాజ్యాంగం ఎలా తయారైనప్పటికీ, దానిలో వున్న నియమాలు, శ్రామిక ప్రజల ప్రయోజనాలను కాపాడేలా వున్నాయో లేవో చూడాలి. కొన్ని వందల పేజీల్లో వున్న రాజ్యాంగంలోని అన్ని విషయాలనూ ఇక్కడ చూడలేము. మచ్చుకి కొన్ని మాత్రమే చూడగలం. రాజ్యాంగం మీద గౌరవం లేకుండా, కాంగ్రెసు పార్టీ ఎమర్జన్సీని విధించిందని బీజేపీ విమర్శ. కానీ, రాజ్యాంగం లోనే వున్న 352వ సూత్రం ప్రకారం, ప్రత్యేక పరిస్తితుల్లో ఎమర్జన్సీని విధించడానికి రాజ్యాంగమే వీలు కల్పించింది. ఇదంతా, పాలకవర్గాల వారు ముందు చూపుతో పెట్టుకున్న వెసులుబాటు! రాజ్యాంగాన్ని మెచ్చుకునేవారు చెప్పే విషయం, ఈ రాజ్యాంగం ప్రసాదించిన కొన్ని హక్కులు: అభిప్రాయ ప్రకటనా స్వేచ్ఛా, సమావేశం అయ్యే స్వేచ్ఛా, సంఘాలు పెట్టుకునే స్వేచ్ఛా. ఇదే రాజ్యాంగంలో, 1963లో చేసిన సవరణ ప్రకారం ఈ హక్కుల్ని కత్తిరించే అధికారాన్ని కూడా రాజ్యాంగమే ప్రభుత్వానికి ఇచ్చింది. ఇది కూడా పాలకవర్గాలు గడుసుగా పెట్టుకున్న నిబంధన! రాజ్యాంగంలో 23వ, 24వ సూత్రాలు దోపిడీ వ్యతిరేక హక్కుని కల్పించాయని చెపుతారు, రాజ్యాంగ సమర్ధకులు. కానీ, ఈ రాజ్యాంగం ప్రకారం, 'దోపిడీ' అంటే శ్రమ దోపిడీ అని కాదు. ఆ సూత్రాల అర్థం, శ్రమ చేయించుకుని జీతం ఇవ్వకపోవడం మాత్రమే దోపిడీ కిందకి వస్తుంది. అంతేగానీ, అదనపు విలువ రూపంలో, జరిగే శ్రమ దోపిడీ గురించి కాదు. కాబట్టి, ఈ పూత, శ్రమ దోపిడీ అనే రాకాసి పుండుని మార్చజాలదు. 47వ సూత్రం ప్రకారం, ప్రజలకి పోషకాహారం అందేలా ప్రభుత్వం చూడాలి. ప్రజల్లో కొందరికి సరైన ఆహారం అందకపోవడానికీ, కొందరికి పొట్టపగిలేలా తినగలిగినంత ఆహారం ఉండడానికీ, కారణం 'దోపిడీ స్వంత ఆస్తే' అనే సంగతి రాజ్యాంగం రాసినవాళ్ళకి తెలీదా? ఉన్నవాళ్ళూ%–%లేనివాళ్ళూ అనే నిజం కళ్ళముందు కనపడలేదా? కాబట్టి, ప్రజలకి పోషకాహారం అందేలా చూడమని చెప్పడం వల్ల దారిద్ర్యం అనే రాకాసి పుండు మానదు. అందరికీ సమానావకాశాలు అని 17వ సూత్రం చెపుతూ వుంటే, 18వ సూత్రమేమో చాతుర్వర్ణాల లాగా, 4 రకాల బిరుదుల్ని ప్రసాదించింది. దేశ పౌరుల్లో కొందరు పద్మశ్రీలు, పద్మ భూషణులు, పద్మ విభూషణులు, భారత రత్నలు. మిగతా అందరూ ఉత్తుత్తి మనుషులు! బాల కార్మికుల శ్రమని నిషేదించడానికి 24వ సూత్రం. భూములూ, ఫ్యాక్టరీలూ, గనులూ, వగైరా ఆస్తులున్న కుటుంబాలలో బాలలెవరూ ఇతరుల ఇళ్ళల్లో, పని స్తలాలలో శ్రమలు చేయడానికి ఎందుకు వెళ్ళరో, రాజ్యాంగ రచయితలకు కారణం తెలియలేదా? కాబట్టి, ఈ సూత్రం కూడా, బాల కార్మిక వ్యవస్త అనే రాకాసి పుండును మాన్పదు. పౌరులకి తగిన జీవనాధారం కల్పించాలని 39వ సూత్రం. రాజ్యాంగ రచయితలకీ, రాజ్యాంగ సభ సభ్యులకీ అవసరానికి మించిన




జీవనాధారం ఎందుకు వుందీ, ఇతరులకు ఎందుకు లేదూ? అసలు జీవనాధారాలకు వీలునిచ్చే భూమి వంటి సాధనాలుగానీ, ఉద్యోగాలుగానీ కోట్లాదిమందికి ఎందుకు లేవు? అనే ప్రశ్నే వేసుకోలేదు రాజ్యాంగ రచయితలు! ఎస్సీ, ఎస్టీల మీద జరిగే 'అత్యాచారాల' నిరోధించే చట్టం ఒకటి వుంది. కానీ, మెజారిటీ కేసుల్లో దానివల్ల ఏ ప్రయోజనమూ లేదు. కంచికచర్ల, కారంచేడూ, చుండూరూ ఘటనలు మనకి తెలుసు. దేశ చరిత్రలో అత్యంత కిరాతకమైన అత్యాచారమూ, హత్యాకాండా, మహారాష్ట్రలోని ఖైర్లాంజీలో జరిగింది. ఆ హంతకులకి ఏమీ జరగలేదు. ఈ దురంతం గురించి, 'ఆంధ్రజ్యోతి'లో, 'వివిధ' పేజీలో, గుంటూరు ఏసుపాదం అనే కవి ఒక గొప్ప వచన కవిత రాశాడు. దానిలో, మొట్టమొదటి పాదంలోనే, 'రాజ్యాంగం పూతలకు, రాకాసి పుండ్లు మానవు...' అంటారు ఏసుపాదం గారు. పేదరికం, నిరుద్యోగం, అనారోగ్యం, దళిత బహుజనుల మీదా, ఆదివాసీల మీదా జరిగే దాడులూ... ఇలాంటి సమస్యలన్నీ 'రాకాసి పుండ్లే! (కాన్సర్ పుండ్లే)'. అందుకే, పార్లమెంటరీ రాజకీయాలలో నమ్మకం లేని వారు, ఇప్పుడున్న దానిని 'శ్రమ దోపిడీకి వీలునిచ్చే రాజ్యాంగం' అని భావించి, 'దీన్ని తిరస్కరించి, కొత్తదాన్ని రాసుకుందాం' అంటారు. గుంటూరు ఏసుపాదం, తన అద్భుత కవితలో చెప్పినట్టు, 'కులాతీత, మతాతీత మానవుడు/ మా'నవ రాజ్యాంగాన్ని' రచిస్తాడు/ ఆగామి యుగాన్ని అనుశాసిస్తాడు!' ఆ 'నవ' రాజ్యాంగం ఎలా ఉంటుందో, కవి చెప్పకపోయినా, ఇప్పుడున్నదానికి పూర్తి వ్యతిరేకంగానూ, భిన్నంగానూ వుంటుంది. సామాజిక రాచపుండ్లకి వీలునివ్వనిదిగా వుంటుంది. అంటే, శ్రమ దోపిడీని అనుమతించనిదిగా వుంటుంది. పౌరులందరూ, ఇతరుల శ్రమని దోచేవారిగా కాక, తాము కూడా శ్రమలు చేసే వారిగా నిర్దేశిస్తుంది. కులాలుగా గడ్డకట్టించిన అసమాన శ్రమవిభజన స్తానంలో, నూతన సమాన శ్రమ విభజనను ప్రవేశపెడుతుంది. అలాంటి రాజ్యాంగం రూపొందాలంటే, ఇప్పుడున్న రాజ్యాంగం స్వభావాన్ని, శ్రామికవర్గ దృక్పథంతో పరిశీలించే పని జరగాలి. అంతేగానీ, దీనికే, 'పూతలు' (సంస్కరణలు) పూసే పనిలో మనం సమయం వృధా చెయ్యకూడదు. ముఖ్యంగా ప్రజల పక్షాన నిలబడే మేధావులు!

## తక్కువ ధరలకే నిత్యావసర సరుకులు



నూజివీడు, జూలై 12 : పేదలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు, తక్కువ ధరలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. గురువారం నూజివీడు రైతు బజారులో ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు అమ్మకాల ప్రత్యేక కౌంటర్‌ను ఆయన ప్రారంభించారు. పలువురు కార్డుదారులకు ఆయన సరుకులను అందించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 282 ప్రత్యేక కౌంటర్ల ద్వారా బియ్యం, కందిపప్పు అందిస్తున్నామని పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రత్యేక కౌంటర్‌లలో కందిపప్పు కేజీ రూ.160, బీపీటీ, సోనా మసూరి బియ్యం, కేజీ రూ.49, బీపీటీ సోనామసూరి ఫైన్‌రైస్ (రారైస్), కేజీ 48 చొప్పున ధరలకు విక్రయించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో నూజివీడు ఆర్డీవో వై.భవానిశంకరి, డీఎస్‌వో, ఆర్ఎస్ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు. రానున్న ఆరునెలల్లో రైతుబజారు సమస్యలను పరిష్కరించి, అధునాతనమైన రైతు బజారును నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి పార్థసారథి తెలిపారు. నూజివీడు రైతుబజారులోని దుకాణాలను గురువారం మధ్యాహ్నం ఆయన పరిశీలించి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతు బజారు, పరిసరప్రాంతాల్లో శానిటేషన్ సరిగా లేదని, రేకులషెడ్లు పాడైపోయి వర్షం కురిసి ఇబ్బంది పడుతున్నామని, దుకాణాల అద్దెలను తగ్గించాలని, మరుగుదొడ్లు నిర్మించాలని మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి వెంటనే శానిటేషన్‌తో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని పురపాలకశాఖ అధికారులను ఆదేశించారు.

# హస్తమా...కమలమా... వైసీపీ దారెటు



కడప, జూలై 12 : వైసీపీకి దారుణ పరాజయం ఎదురైంది. ఓటమిని పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. అధినేత జగన్ వరుస సమీక్షలు నిర్వహించి నాయకులతో మాట్లాడుతున్నారు. నియోజకవర్గాల వారీగా వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. లోపం ఎక్కడ జరిగిందో ఆరా తీస్తున్నారు. 2029 నాటికి పార్టీని పూర్వ వైభవం దిశగా తీసుకెళ్తానని చెబుతున్నారు. పార్టీలో ప్రక్షాళన సైతం ప్రారంభించారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన ఒకరిద్దరిని సస్పెండ్ కూడా చేశారు. నియోజకవర్గాల ఇన్చార్జిలను కూడా మార్చుతున్నారు. అయితే అంతవరకు ఓకే కానీ.. పార్టీలో సీనియర్లు మాత్రం మౌనం వీడడం లేదు. కొందరైతే పార్టీ కార్యక్రమాల విషయంలో అంటీ ముట్టనట్టుగా ఉన్నారు. ముఖ్యంగా జగన్ క్యాబినెట్లో మంత్రి పదవులు అనుభవించిన వారు సైతం అజ్ఞాతంలోకి వెళ్లిపోవడం ఆందోళన కలిగిస్తోంది. చాలామందికి వైసిపి పూర్వవైభవం వస్తుందని నమ్మకం లేదు. ఆ దిశగా జగన్ తీసుకెళ్లలేరనేది ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. అందుకే ప్రత్యామ్నాయాలు చూసుకోవాలని చూస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బిజెపిలోకి వెళ్తే సేఫ్ జోన్ లో ఉంటామని భావిస్తున్నారు. జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుంటోంది. ఆ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమి ఎన్డీఏకు గట్టిగానే ఫైట్ ఇచ్చింది. బిజెపి బలం సైతం తగ్గింది. ఇటువంటి తరుణంలో కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. అక్కడ కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుంటే ఆ ప్రభావం ఏపీ పై తప్పకుండా పడుతుంది. ఇప్పటికే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. బిజెపికి అక్కడ జనం తిరస్కరించారు. తెలంగాణలో సైతం మూడో స్థానంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా అధికారంలోకి రాగలిగింది. ఆ రెండు రాష్ట్రాలతో ఏపీకి ప్రత్యేక అనుబంధం ఉంది. ఇప్పటికీ వైసీపీ నేతలకు హైదరాబాదులో ఆస్తులు ఉన్నాయి. రాయలసీమ నేతలకు బెంగళూరులో వ్యాపారాలు నడుస్తున్నాయి. సహజంగానే వారు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతారు. మెజారిటీ వైసీపీ నేతల పూర్వాశ్రమం కాంగ్రెస్ పార్టీ. వైసిపి బలహీనమైంది. ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం దూకుడు మీద ఉంది. అందుకే ఎక్కువమంది వైసీపీ నేతలు కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు సమాచారం. ఒకవేళ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే మాత్రం.. వైసిపి సీనియర్లు కాంగ్రెస్ లోకి వెళ్లడం ఖాయంగా తెలుతోంది.బిజెపిలోకి తాజా మాజీ మంత్రులు చాలామంది వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నది ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి నేతృత్వంలోనే నలుగురు వైసీపీ ఎంపీలు బిజెపిలో చేరతారని టాక్ నడుస్తోంది. మరి ముఖ్యంగా కడప ఎంపీ అవినాష్ రెడ్డి ని సీఎం జగన్ బిజెపిలోకి పంపిస్తున్నారు అన్నది ఒక వార్త వైరల్ అంశంగా మారింది. మిథున్ రెడ్డి విషయంలో ఇదే తరహా ప్రచారం జరగగా.. ఆయన ఫుల్ క్లారిటీ ఇచ్చారు. వైసీపీలోనే కొనసాగుతానని తేల్చి చెప్పారు. మరోవైపు రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి నేతృత్వంలో కొందరు వైసీపీ రాజ్యసభ సభ్యులు బిజెపిలోకి వెళ్తారని కూడా టాక్ నడిచింది. జగన్ పై ఉన్న కేసుల దృష్ట్యా.. గత ఎన్నికల్లో ఓడిపోయిన టిడిపి అనుసరించిన వ్యూహాన్ని జగన్ కొనసాగిస్తారని కూడా ఊహాగానాలు వచ్చాయి. నాడు తెలుగుదేశం పార్టీ ఓడిపోయిన వెంటనే నలుగురు రాజ్యసభ సభ్యులు బిజెపిలో చేరారు. ఇలా చేరిన వారంతా చంద్రబాబుకు అత్యంత విధేయులే. ఇప్పుడు కూడా జగన్ తన విధేయులను బిజెపిలోకి పంపించి? కేసుల ప్రమాదం నుంచి తప్పించే ప్రయత్నం చేస్తారని టాక్ నడుస్తోంది. తాజాగా తాజా మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బిజెపిలోకి వెళ్తారని ప్రచారం నడుస్తోంది. ఆర్థిక శాఖ పై శ్వేత పత్రం విడుదల చేసేందుకు చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. ఈ తరుణంలో ఆ శాఖలో చాలా రకాల అవకతవకలు వెలుగు చూసినట్లు ప్రచారం జరుగుతోంది. వైసిపి ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా అప్పులు, పరిమితికి మించి రుణాలు తీసుకున్న సంగతి తెలిసిందే. అందుకే భారీ లోపాలు వెలుగు చూసినట్లు తెలుస్తోంది. ఆర్థిక శాఖ నిర్వర్తించిన బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగిస్తున్నట్లు సమాచారం. అందుకే సేఫ్ జోన్ గా ఉండాలంటే బిజెపి శ్రేయస్కరమని బుగ్గన భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఫుల్ క్లారిటీ రావాల్సి ఉంది.పరాజయం తర్వాత చాలామంది సీనియర్లు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఒకరిద్దరు తప్ప అంతా సైలెంట్ అయ్యారు. అటువంటి వారికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ టచ్ లోకి వచ్చినట్లు ప్రచారం జరిగింది. స్వయంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారని.. గతం మాదిరిగా సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలుస్తోంది. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగిన నాయకులు.. తప్పనిసరి పరిస్థితుల్లో పార్టీని వీడారు. వైసీపీలో చేరారు. కానీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛను మాత్రం వారు మర్చిపోలేదు.అందుకే కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటే ఆ పార్టీలో చేరడం ఉత్తమమని చాలామంది నాయకులు ఒక భావనతో ఉండేవారు. అయితే ఇప్పుడు వైసిపి ఓడిపోవడం, కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడంతో ఇటువంటి నేతలు పునరాలోచనలో పడ్డారు. ఏకంగా అగ్రనేత రాహుల్ ఆహ్వానించడంతో కొందరు సీనియర్లు సమయం చూసి కాంగ్రెస్ పార్టీలోకి వస్తామని చెప్పినట్లు సమాచారం.

# ప్రకాశం బ్యారేజ్ నుంచి కృష్ణా పశ్చిమ డెల్టాకు సాగు నీటి విడుదల



విజయవాడ, జూలై 12 : ప్రకాశం బ్యారేజ్ నుంచి కృష్ణా పశ్చిమ డెల్టాకు సాగు నీటిని మంత్రులు విడుదల చేశారు. డెల్టా సాగు, తాగు అవసరాల కోసం జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నీటిని విడుదల చేశారు. గుంటూరు జిల్లా ఉండవల్లి వద్ద డెల్టా ప్రధాన రెగ్యులేటర్ వద్ద కృష్ణమ్మకు పూజలు నిర్వహించారు.డెల్టా రెగ్యులేటర్ నుంచి గేట్లు తెరిచి 500 క్యూసెక్కులను విడుదల మంత్రి నిమ్మల విడుదల చేశారు. వ్యవసాయాన్ని, రైతులను కాపాడుకోవడం తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. – జగన్ హయాంలో ఇరిగేషన్ శాఖను 20 ఏళ్లు వెనక్కి లాగారని ఆరోపించారు. పట్టిసీమ వట్టిసీమన్న జగన్.. రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.చంద్రబాబు హయాంలో సాగునీటికి అత్యంత ప్రాధాన్య మిచ్చారని, ఒకేరోజు నాలుగు ఎత్తిపోతల పథకాలు ప్రారంభించామన్నారు. బ్యారేజ్ నుంచి తూర్పు, పశ్చిమ డెల్టాలకు నీటి విడుదల చేస్తున్నామని ప్రకటిచారు.వైసీపీ హయంలో అత్యవసరమైన తాగునీటి రంగం సైతం నిర్లక్ష్యానికి గురైందని.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్రంలో ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టి.. సద్వినియోగం చేసుకొని ప్రజల తాగు, సాగునీటి అవసరాలను తీర్చేందుకు కృషిచేస్తున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు అన్నారు.సమర్థవంతమైన జల వనరుల నిర్వహణ ద్వారా పెద్ద ఎత్తున సంపద సృష్టించవచ్చని.. తద్వారా సమాజంలోని అన్ని వర్గాలూ లాభపడటమే కాకుండా ఆయా ప్రాంతాలు, రాష్ట్రం సుభిక్షమవుతుందని పేర్కొన్నారు. ఉన్న ఆయకట్టును కాపాడుకుంటూ కొత్త ఆయకట్టు అభివృద్ధికి కృషిచేయడం ద్వారా వ్యవసాయ రంగాన్ని, రైతులను అభివృద్ధి పథంలో నడిపించొచ్చన్నారు.ముఖ్యమంత్రి ఎంతో ముందుచూపుతో పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారని.. దీంతో గోదావరి జలాలు, కృష్ణకు చేరి దాదాపు 13 లక్షల ఎకరాలకు సాగునీరు, 30–40 లక్షల మందికి తాగునీరు అందించేందుకు వీలవుతోందన్నారు.నిర్లక్ష్యానికి గురైన పట్టిసీమతో పాటు తాడిపూడి, పురోషోత్తపట్నం, పుష్కరల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టిసీమ నుంచి 6,500 క్యూసెక్కుల వరకు నీరు విడుదలవుతోందని.. మరో 500–600 క్యూసెక్కుల తాడిపూడి నీరు కూడా దీనికి తోడవుతోందని వివరించారు. ఈ రోజు కాలువలకు నీరు విడుదల చేయడం చాలా ఆనందంగా ఉందని.. ఈ నీటిని తొలి ప్రాధాన్యంగా తాగునీటికి తర్వాత ఖరీఫ్ నారుమళ్లకు ఉపయోగించుకోవాలని సూచించారు.తూర్పు డెల్టాలో ఎన్‌టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో 7,38,000 ఎకరాలకు సాగునీరుతో పాటు 11 నియోజకవర్గాల పరిధిలో చెరువులను నింపి ప్రజల దాహార్తిని తీర్చేందుకు వీలవుతుందన్నారు. డెల్టా కాలువలు, డ్రెయిన్లలో పూడిక, గుర్రపు డెక్క, తూటికాడ వల్ల నీరు సరిగా ప్రవహించడం లేదని.. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా యుద్ధ ప్రాతిపదికన గుర్రపుడెక్క, తూడు తీసే పనులకు ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.గత ప్రభుత్వంలో నిర్వహణ లేక సాగునీటి రంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని.. చిన్నపాటి వర్షాలకు పంట నీట మునిగి రైతులకు నష్టం వాటిల్లే పరిస్థితి వచ్చిందన్నారు. వ్యవసాయ రంగానికి సాగునీటి కాలువలతో పాటు డ్రెయిన్లు చాలా ముఖ్యమని.. వీటిలో పూడిక తీయకపోవడం వల్ల కృష్ణా డెల్టా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు.

# తవ్వే కొద్ది అక్రమాలు...



తిరుమల, జూలై 12 : తిరుమలలో తవ్వే కొద్ది అక్రమాలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. వీఐపీలు, వివిధ దర్శనాల విషయంలో ఎన్నెన్నో అవకతవకలు బయటపడ్డాయి. ఒకేరోజు పదుల సంఖ్యలో బ్రేక్ దర్శనాలు కొనసాగాయి.మంత్రులు, ప్రజా ప్రతినిధుల వెంట పదుల సంఖ్యలో అనుచరులు బ్రేక్ దర్శనానికి వెళ్లిన సందర్భాలు కూడా ఉన్నాయి.ఇప్పుడిప్పుడే అవి వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా దర్శన టికెట్ల విషయంలో సైతం భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది.శ్రీవారి ప్రత్యేక దర్శనం, ఆర్జిత సేవా టిక్కెట్లు ఒకే ఫోన్ నెంబర్ తో ఎక్కువ టికెట్లు పొందారని టీటీడీ ఐటీ విభాగం సిబ్బంది పరిశీలనలో వెలుగు చూడడం గమనార్హం. ప్రస్తుతం ఇదే హాట్ టాపిక్ గా మారింది.చిత్తూరు జిల్లాకు చెందిన వైసిపి మాజీ మంత్రుల పేరుతో భారీగా బ్రేక్ దర్శనాలకు సిఫారసు లేఖలు అందినట్లు తెలుస్తోంది. గత ఏడాది 100 ఫోన్ నెంబర్లతో అధిక సంఖ్యలో ప్రత్యేక దర్శనం టికెట్లు, ఆర్జిత సేవా టిక్కెట్లు తీసుకున్నారని,తరువాత వాటిని ఇతరులకు విక్రయించారని అధికారులు చెబుతున్నారు. గత ఏడాది ఒకే ఫోన్ నెంబర్తో 34 సార్లు దర్శన టికెట్లు బుక్ చేశారని అధికారుల పరిశీలనలో వెలుగు చూసింది. పేరుకే ఆన్ లైన్ అని.. గోల్ మాల్ భారీగా జరిగిందని ఐటీ విభాగం చెబుతోంది. ఆన్లైన్ లో ఓ వ్యక్తి అయితే తన ఫోన్ నంబర్ తో 1279 సార్లు ఆర్జిత సేవా టిక్కెట్లు బుక్ చేసుకున్నాడని తాజాగా వెలుగు చూసింది. ఇది సామాన్య విషయం కాదని.. ఇంటి దొంగల సహకారం లేనిదే సాధ్యపడదని టీటీడీ అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఈవో శ్యామలరావు దీనిపై సీరియస్ గా దృష్టి సారించారు. ప్రత్యేక విచారణకు ఆదేశించారు. సుదీర్ఘకాలం తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా ధర్మారెడ్డి వ్యవహరించారు. దీంతో అక్రమాలకు అడ్డాగా తిరుమల మారిపోయిందన్న విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా వైసిపి ప్రజాప్రతినిధుల సిఫారసులకు పెద్దపీట వేశారన్న విమర్శ ఉంది. అప్పట్లో కొందరికి లబ్ధి చేకూరేందుకు టీటీడీ సిబ్బంది కూడా చూసీ చూడనట్టు వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. మరో ఫోన్ నెంబర్తో అయితే 403 సార్లు ప్రత్యేక దర్శనం టికెట్లు, ఆర్జిత సేవా టికెట్లు బుక్ చేశారని వెలుగు చూసింది. ఇంకో నెంబర్తో అయితే ఏకంగా 807 గదులు బుక్ చేశారని వెలుగు చూడడం ఆందోళన కలిగిస్తోంది. ఓ వ్యక్తి సంవత్సరంలో 807 సార్లు తిరుమల వచ్చి ఉండడం ఎలా సాధ్యం అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అధికార వర్గాలు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. రోజుకు రెండుసార్లు గదులు బుక్ చేసిన కూడా ఒక సంవత్సరంలో 807 గదులు బుక్ చేయడం అసాధ్యమని..దీని వెనుక మాఫియా ఉందని.. భారీగా అవకతవకలు చోటుచేసుకున్నాయని.. సమగ్ర దర్యాప్తు కావాలని భక్తులు కోరుతున్నారు.వైసిపి పాలనలో తిరుమలలో అనేక అవకతవకలు వెలుగు చూశాయి. కానీ ప్రభుత్వం చూసి చూడనట్టుగా వ్యవహరించింది. ఫలితంగా అవినీతి పతాక స్థాయికి చేరుకుంది. ప్రత్యేక దర్శన టికెట్లు, ఆర్జిత సేవా టిక్కెట్లు, గదులు.. ఇలా అన్నింటిని దళారుల చేతిలో పెట్టి బ్లాక్ లో విక్రయించేవారన్న అనుమానాలు ఉన్నాయి. గత ఏడాది 100 ఫోన్ నెంబర్లతో అధికంగా టిక్కెట్లు కేటాయించడాన్ని అధికారులు గుర్తించారు. ఆ ఫోన్ నెంబర్లు ఎవరివి?టిక్కెట్లు ఎందుకు బుక్ చేశారు?నిజంగా టిక్కెట్లు అర్హులకు అందించారా? లేకుంటే బ్లాక్ లో అమ్మేశారా? అనేది ఆరా తీసే పనిలో పడ్డారు టీటీడీ సిబ్బంది.

# ఇసుక మాఫియాకు చెక్



విజయవాడ, జూలై 12 : ఇసుక మాఫియాకు చెక్ పడింది. చంద్రబాబు ప్రభుత్వం వచ్చీ రాగానే ఇసుక మాఫియాకు కళ్లెం వేసేలా ఇసుక విధానాన్ని తీసుకొచ్చారు. ప్రజల కళ్లలో దుమ్ము కొట్టి, ఇసుకను పొలిమేర దాటించిన ఇసుకాసురుల భరతం పట్టే బ్రహ్మాస్త్రంగా కొత్త చట్టాన్ని రూపొందించారు. చంద్రబాబు 2014–2019 పాలనలో ఉచిత ఇసుక విధానం ద్వారా ఇసుక మాఫియా కోట్లు కొల్లగొట్టిందని జగన్ ప్రభుత్వం ఆరోపిస్తూ అప్పట్లో నూతన విధానం తీసుకొచింది. నూతన ఇసుక పాలసీపై 2019 సెప్టెంబర్ 4న జగన్ ప్రభుత్వం జీవో 70, 70 జారీ చేసింది. దాని ప్రకారం టెండర్లు నిర్వహించి ఇసుక విక్రయాలకు ఒక విధానాన్ని తీసుకొచ్చారు. ఆ తర్వాత ఆఫ్ లైన్, ఆన్ లైన్ విధానాల్లో ఇసుక విక్రయాలు జరిపారు. అయినా జరగాల్సిన తంతు జరిగిపోయింది.ఇక చంద్రబాబు మొదటి తీసుకొచ్చిన ఉచిత విధానం కూడా పలు ఆరోపణలు ఎదుర్కొంది. మొదటి ఉచిత ఇసుక విధానం అమల్లో అక్రమ ఇసుక తవ్వకాలపై ఎన్జీటీ తీవ్రంగా స్పందించింది. ఏకంగా 100 కోట్ల రూపాయల జరిమానా విధించింది. ఈ తీర్పునకు సంబంధించి వచ్చిన ఆరోపణలు కూడా సీఎంగా చంద్రబాబు నివాసం ఉంటున్న కరకట్ట ప్రాంతంలో జరిగిన అక్రమ ఇసుక తవ్వకాలపైనే కావడం గమనార్హం.ఇప్పుడు చంద్రబాబు రెండోసారి ఉచిత ఇసుక విధానాన్ని తిరిగి తీసుకొచ్చారు. కొత్త ప్రభుత్వంలో ఉచితంగానే ఇసుకను అందిస్తామని చెప్పిన ప్రభుత్వం అందుకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసింది. కలెక్టర్లకు ఇచ్చిన అంతర్గత ఉత్తర్వుల మేరకు తాత్కాలికంగా ఇసుక సరఫరా చేసేందుకు వీలుగా ఉత్తర్వులు ఇచ్చారు. కొత్త విధానం వచ్చే వరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయి. అలాగే గత ప్రభుత్వం తీసుకొచ్చిన ఇసుక పాలసీలను రద్దు చేసింది. ఏపీలో ఇసుక అమ్మకాల కోసం ఇచ్చిన ఉత్తర్వుల్లో తమ లక్ష్యాలను ప్రభుత్వం వివరించింది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఇసుక అమ్మకాల కోసం జిల్లా కలెక్టర్ చైర్మన్ గా కమిటీలు ఏర్పాటు చేస్తారు. ఎస్పీ, జేసీ వంటి అధికారులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ర్యాంపుల్లో తవ్వకాలు, లోడింగ్, అన్ లోడింగ్, పాలనా ఖర్చులు, పన్నుల ఆధారంగా జిల్లా కమిటీలు ఇసుక రేట్లను నిర్ణయిస్తాయి. ఇసుక కొనుగోలుదారులు యూపీఐ పేమెంట్స్ ద్వారానే చెల్లింపులు చేయాలి.ప్రతీ వినియోగదారులు రోజుకు గరిష్టంగా 20 టన్నుల ఇసుక మాత్రమే కొనుగోలు చేయాలి. పరిమితికి మించి స్టాక్ పెట్టడం, ప్రభుత్వం నుంచి తీసుకున్న ఇసుక తిరిగి అమ్మడం, ఇతర రాష్ట్రాలకు తరలింపు నిషేధం. అయితే రాష్ట్ర ఖజానాకు రెవెన్యూ లేకుండా ఇసుక సరఫరా జరపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వినియోగదారులకు ఇసుకను ఉచితంగా ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఇసుక సరఫరాపై మార్గదర్శకాలు విడుదల చేసింది.

# కేసులు... ఫిరాయింపులు

విజయవాడ, జూలై 12 : ఏపీలో అధికారం చేతులు మారాక కొందరు వైసీపీ నేతల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఐదేళు అధికారంలో ఉండగా, చక్రం తిప్పిన నేతలు నోటికి పని చెప్పిన నాయకులు. ఇప్పుడు గుట్టుగా కాలం వెళ్లదీస్తున్నారు. తమ ఆచూకీ కూడా తెలియకుండా పూర్తిగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. అలాంటి వారిలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు కొడాలి నాని. పౌరసరఫరాల శాఖ మాజీ మంత్రి కొడాలి నాని గత ఐదేళ్లలో ఎలాంటి సౌండ్ చేసే వారో అందరికీ తెలిసే ఉంటుంది. ఏది మంచో ఏదో చెడో కూడా ఆలోచించకుండా ప్రత్యర్థులపై మాటలతో విరుచుకుపడి టీడీపీకి టార్గెట్ అయ్యారు కొడాలి నాని.అసెంబ్లీ, కేబినెట్ భేటీ, పబ్లిక్ మీటింగ్ ఇలా ఏదైనా సరే వెనకా ముందు ఆలోచించకుండా సీఎం చంద్రబాబుపై ఏకవచనంతో విరుచుకుపడిన కొడాలి నాని ఇప్పుడు కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఒకవైపు సీఎం చంద్రబాబు, మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ ఉమ్మడిగా టార్గెట్ చేయడంతో కొడాలి పరిస్థితి ముందు నుయ్యి.. వెనక గొయ్యిలా తయారైంది.

దాదాపు 20 ఏళ్లుగా గుడివాడలో నిర్మించుకున్న సామ్రాజ్యం ఒక్క గాలివానకు కూలిపోయినట్లు గత ఎన్నికల్లో కూటమి సునామీతో కొడాలి కోట గల్లంతైంది. దీంతో కష్టాలన్నీ కూడబలుక్కుని కొడాలిని చుట్టుముడుతున్నాయి.తొలుత వలంటీర్లు, ఆ తర్వాత బెవరేజస్ గొడౌన్ గొడవలో ఓ లీజుదారు మాజీ మంత్రి కొడాలిపై కేసులు పెట్టారు. ఈ కేసుల్లో ముందస్తు బెయిల్ తెచ్చుకున్న కొడాలిని.. ఇంకోవైపు నుంచి బియ్యం స్కాం కమ్మేస్తోందంటున్నారు. కాకినాడలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో బియ్యం స్కాంపై తనిఖీలు చేస్తున్న అధికారులు ఉచ్చు బిగిస్తుంటే ఆ ఉచ్చులో కొడాలి కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది. ఇలా కేసులతో కుమ్మేయాలని ప్రభుత్వం చూస్తుంటే స్థానిక ప్రజలు కూడా తిరుగుబాటు చేస్తుండటం మాజీ మంత్రికి షాకిస్తోందంటున్నారు. ఇరవయ్యేళ్లుగా గుడివాడను అడ్డాగా చేసుకున్న కొడాలి? ఈ ఎన్నికల్లో దాదాపు 50 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇక వైసీపీ ప్రభుత్వం కూడా ఓడిపోవడంతో ఒంటరి అయ్యారు మాజీ మంత్రి కొడాలి నాని. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ప్రతీకారంతో రగిలిపోయిన టీడీపీ కేడర్ మాజీ మంత్రి ఇంటిపై దాడికి వెళ్లినా ఎలాంటి చప్పుడు చేయలేదు కొడాలి నాని. అంతేకాదు తన సహజ సిద్ధశైలికి భిన్నంగా నడవడం మొదలుపెట్టారు. ఎన్నికల ఫలితాలు విడుదలై నెలరోజులు అవుతున్నా ఒకటి రెండు సార్లు మాత్రమే బయటకి వచ్చిన కొడాలి నాని ఆ తర్వాత ఎక్కడున్నారో కూడా తెలియడం లేదు. పార్టీ కార్యకర్తలకు కూడా అందుబాటులో ఉండటం లేదని అంటున్నారు. ఇదే సమయంలో కొడాలి అనుచరులు ఆక్రమణల్లో ఉన్న భూములు, సినిమా థియేటర్‌ను స్థానికులు తిరిగి ఆక్రమించుకోవడం గుడివాడ రాజకీయంలో కీలక పరిణామంగా మారింది.మొత్తానికి నలువైపుల నుంచి మాజీ మంత్రి కొడాలిని ఇరుకున పెట్టడమే టార్గెట్‌గా ప్రభుత్వం పావులు కదుపుతోంది. దీనికి స్థానిక ప్రజలు సహకరిస్తుండటం.. మాజీ మంత్రిని ఊపిరి ఆడకుండా చేస్తోంది. ప్రస్తుతానికి రెండు కేసుల్లో ముందస్తు బెయిల్ పొందిన కొడాలికి కొంత ఉపశమనం లభించినా, మున్ముందు ప్రభుత్వం తీసుకోబోయే చర్యలే టెన్షన్ పెడుతున్నాయంటున్నారు. ముఖ్యంగా కాకినాడ కేంద్రంగా కూపీలాగుతున్న బియ్యం స్కాంలో కొడాలి పాత్ర ఏంటనేది ప్రభుత్వం ఆరా తీస్తోందంటున్నారు. ఏదైనా సరే కొడాలి డేంజర్ జోన్‌లో చిక్కుకున్నారని.. ఆయన బయట పడటం ఎలా అన్నదే పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్‌టాపిక్‌గా మారింది.

# కవితకు బెయిల్... అప్పుడేనా



హైదరాబాద్, జులై 12 : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తనయ, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కారాగార వాసం ఇప్పట్లో ముగిసే అవకాశం కనిపించడం లేదు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మార్చి 15న కవితను హైదరాబాద్‌లోని ఆమె ఇంట్లో అరెస్టు చేసింది. తర్వాత ఢిల్లీకి తరలించి ప్రత్యేక కోర్టులో హాజరు పరిచింది. కోర్టు రిమాండ్ విధించడంతో నాలుగు నెలలుగా తీహార్ జైల్లో ఉంటుంది.అరెస్టై ఐదు నెలలు కావస్తున్న ఆమెకు ఇంతవరకు బెయిల్ దొరకలేదు. కవిత పలుమార్లు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. కానీ ప్రతీసారి దర్యాప్తు సంస్థలు ఈడీ, సీబీఐ వ్యతిరేకిస్తున్నాయి. చార్జిషీటు దాఖలు చేసినా కవితకు బెయిల్ ఇవ్వొద్దని కోర్టులకు విన్నవిస్తున్నాయి. దర్యాప్తు సంస్థల వాదనలతో న్యాయమూర్తులు కూడా ఏకీభవిస్తున్నారు. దీంతో కవిత బెయిల్ ఆశలు ఆవిరవుతున్నాయి. సీబీఐ ప్రత్యేక న్యాయస్థానంతోపాటు, ఢిల్లీ హైకోర్టులో బెయిల్ కోసం కవిత తరపు న్యాయవాదులు పలుమార్లు పిటిషన్ వేశారు. ఇక్కడ నిరాశ ఎదురుకావడంతో ఈసారి సుప్రీంకోర్టు తలుపు తట్టే యోచనలో ఉన్నారు. తీహార్ జైల్లో కవితను కలిసి ఎందుకు వెళ్లిన కేటీఆర్, హరీశ్‌రావు ఈ మేరకు సూచనలు చేశారు. ఇదే సమయంలో బీజేపీ పెద్దలతోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.కవిత బెయిల్.. కేజ్రీవాల్ బెయిల్‌తో ముడిపడి ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. కేజ్రీవాల్‌కు బెయిల్ వచ్చిన తర్వాతనే కవితకు బెయిల్ వచ్చేందుకు మార్గం సుగమం అవుతుందని న్యాయనిపుణులు చెబుతున్నమాట. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం జైల్లో ఉన్నారు. ఆయనకు కింది కోర్టు బెయిల్ ఇచ్చింది. దీనిని దర్యాప్తు సంస్థలు హైకోర్టులో సవాల్ చేశాయి. హైకోర్టు బెయిల్‌కు బ్రేక్ వేసింది. ప్రస్తుతం ఆయన సుప్రీంకోర్టులో బెయిల్ కోసం పోరాడుతున్నారు. సుప్రీంకోర్టులో ఆయనకు బెయిల్ వస్తే కవిత కూడా అదే మార్గం అనుసరించే అవకాశం ఉంది.లిక్కర్ స్కాంలో అప్రూవర్లుగా మారిన వారికి మాత్రమే ఇప్పటివరకు న్యాయస్థానాలు బెయిల్ ఇచ్చాయి. ఢిల్లీ డిప్యూటీ సీఎంగా సిసోడియా అరెస్ట్ అయి ఏడాది దాటిపోయింది. అప్రూవర్‌గా మారకపోవడంతో ఆయనకు బెయిల్ రాలేదు.

# పోస్టుల భర్తీకి సయోధ్య బ్రేక్

నల్గొండ, జులై 12 : తెలంగాణ కాంగ్రెస్‌లో సయోధ్య లేకే పీసీసీ చీఫ్, మంత్రివర్గ విస్తరణపై అధిష్టానం కసరత్తు కొలిక్కి రావడం లేదని గాంధీభవన్ టాక్. మరీ ముఖ్యంగా నల్లగొండ జిల్లాకు చెందిన నేతల వ్యవహారం కారణంగానే పదవుల భర్తీ ప్రక్రియకు ఫుల్‌స్టాప్ పడిందని చర్చ జరుగుతోంది.ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన నేతలు మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కించుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు? వారు పెడుతున్న కండీషన్లతో మొత్తం ప్రక్రియను పెండింగ్ పెట్టాలని హైకమాండ్ నిర్ణయించిందట.. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా నుంచి సీనియర్ నేతలు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రివర్గంలో కొనసాగుతున్నారు. తాజా మంత్రివర్గ విస్తరణలో తనకు చోటు కల్పించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గట్టిగా పట్టుబడుతున్నారు.బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి వస్తే మంత్రివర్గంలో అవకాశం కల్పిస్తామని అధిష్టానం పెద్దలు తనకు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ? తనకు ఎట్టిపరిస్థితుల్లోనూ మంత్రి వర్గంలో చోటివ్వాలని డిమాండ్ చేస్తున్నారట రాజగోపాల్‌రెడ్డి. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా భువనగిరి పార్లమెంట్‌లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకొస్తే కచ్చితంగా మంత్రిపదవి ఇస్తామని మరోసారి హామీ ఇచ్చారని? తనకు మంత్రి పదవి ఇచ్చి అన్న మాట నిలబెట్టుకోవాల్సిందేనని పట్టుబడుతున్నారట రాజగోపాల్‌రెడ్డి.పార్టీ పెద్దల ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తి బాధ్యతలు తీసుకొని భారీ మెజారిటీతో గెలిపించానని గుర్తు చేస్తూ అధిష్టానంపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు రాజగోపాల్‌రెడ్డి. తామిచ్చిన మాట ప్రకారం రాజగోపాల్‌రెడ్డిని క్యాబినెట్‌లోకి తీసుకోడానికి అధిష్టానం కూడా సిద్ధమైందని సమాచారం. ఐతే ఇక్కడే అసలు ట్విస్ట్ మొదలైందంటున్నారు. సీనియర్ నేత, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి రంగంలోకి దిగి.. రాజగోపాల్‌రెడ్డికి మంత్రిగా అవకాశమిస్తే? తన భార్యకు క్యాబినెట్‌లో బెర్త్ ఇవ్వాలని పట్టుబడుతున్నారట? కోమటిరెడ్డి ఫ్యామిలీలో ఇప్పటికే వెంకట్‌రెడ్డి మంత్రిగా ఉన్నారని.. రాజగోపాల్ రెడ్డి తన అవసరానికి బీజేపీలోకి వెళ్లి.. తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చారని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారట..జిల్లాలో కోమటిరెడ్డి కుటుంబానికే రెండు మంత్రి పదవులిస్తే.. పార్టీకి లాయలిస్ట్‌గా పనిచేసిన తమ కుటుంబం సంగతి ఏంటని ప్రశ్నిస్తున్నారు ఉత్తమ్? ఏడేళ్ల పాటు పీసీసీ చీఫ్‌గా పనిచేసిన తాను పార్టీ అప్పగించిన ప్రతిపనినీ తూ.చ. తప్పకుండా నెరవేర్చానని గుర్తుచేస్తున్నారట ఉత్తమ్. అంతేకాకుండా నల్లగొండ పార్లమెంట్ బాధ్యత తీసుకొని రికార్డు మెజారిటీతో గెలిపించామని చెబుతున్నారు ఉత్తమ్. మంత్రివర్గంలో జిల్లాకు ఛాన్స్ ఇస్తే.. తన భార్య కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నట్లు గాంధీభవన్ సమాచారం. మంత్రి ఉత్తమ్ కండిషన్‌తో హైకమాండ్ డైలమాలో పడిపోయిందని అంటున్నారు.ఇలా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి తమ ప్రయత్నాలు చేస్తుండగా, ఉమ్మడి నల్గొండకే చెందిన మరో ఎమ్మెల్యే కూడా మంత్రి పదవి ఆశిస్తూ మంత్రాంగం నడుపుతుండటం కాంగ్రెస్‌లో కాకరేపుతోంది. మంత్రి వర్గంలో లంబాడ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ.. దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ మంత్రివర్గ రేసులోకి వస్తున్నారు. ఇప్పుడు ఉన్నవే ఆరు బెర్తులు.. వీటిని సామాజిక సమీకరణాల ఆధారంగా ఫుల్ పిల్ చేయాల్సి ఉంటుందని? ఆరులో మూడు బెర్తులు ఒకే జిల్లా వారు అడుగుతుండటంతో ఏం చేయాలో తేల్చుకోలేని కాంగ్రెస్ అధిష్టానం? పీసీసీతోపాటు మంత్రి పదవుల భర్తీని పెండింగ్‌లో పెట్టిందంటున్నారు.నేతలు పదవుల కోసం పోటాపోటీగా ఒత్తిడి తెస్తుండటంతో ఏం చేయాలో అర్థం కాక పార్టీ హైకమాండ్ తల పట్టుకుంటోందంటున్నారు. కరవమంటే కప్పకు కోపం.. విడువమంటే పాముకు కోపం అన్న చందంగా నేతల తీరు ఉండటం.. ఎవరికి ఏం సర్ది చెప్పాలో అర్థం కాకపోవడంతో కొన్ని రోజుల పాటు మంత్రివర్గ విస్తరణను హోల్డ్‌లో పెట్టాలని నిర్ణయించింది కాంగ్రెస్ అధిష్టానం.సో.. ఇలా మంత్రివర్గ విస్తరణ విషయంలో చిక్కుముడులు పడటంతో పీసీసీ చీఫ్ వ్యవహారాన్ని కూడా ప్రస్తుతానికి హోల్డ్‌లో పెట్టింది కాంగ్రెస్ హైకమాండ్. మంత్రివర్గంలో సామాజిక సమీకరణాల ప్రకారం ఛాన్స్ దొరకని వారికి పీసీసీలో అవకాశం కల్పించాలనే ఆలోచనతో పక్కన పెట్టారు.

# కేటీఆర్ కు మతిమరుపు ఉందా



హైదరాబాద్, జులై 12 : కేటీఆర్.. బీఆర్ఎస్ పార్టీలో కీలక నేత.. మాజీ మంత్రి. పదేళ్ల పాటు ఆయన రాష్ట్రానికి ఆయన సేవలందించారు. అమెరికాలో చదువుకున్నారు.. ఇంగ్లీష్ అనర్గళంగా మాట్లాడేస్తారు. ఇన్నీ అర్హతలున్న కేటీఆర్‌కు కాస్త కామన్‌సెన్స్‌తో పాటు.. జ్ఞాపకశక్తి తక్కువనిపిస్తోంది. ఫస్ట్ కేటీఆర్ రీసెంట్‌గా చేసిన ఓ ట్వీట్‌ను చూద్దాం. ట్వీట్ సారాంశం ఏంటంటే.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 400 ఎకరాల ప్రభుత్వ భూములను ఫైనాన్స్ కంపెనీలకు తనఖా పెడుతోంది. వీటి విలువ రూ.20 వేల కోట్లు.. వీటిని తనఖా పెట్టి రూ.10 వేల కోట్ల నిధులను సమీకరించనుంది రాష్ట్ర ప్రభుత్వం. దీనికి మధ్యవర్తిగా ఒక మర్చంట్ బ్యాంకర్‌ను పెట్టి వారిని 100 కోట్ల కమిషన్ ఇచ్చేందుకు రెడీ అయ్యింది. కోకాపేట, రాయదుర్గం వంటి ప్రాంతాల్లోనే ఎక్కువగా ఐటీ పరిశ్రమలు వస్తున్నాయన్న విషయం నిజం. అలాంటి ప్రాంతంలో 400 ఎకరాలు ప్రైవేట్ సంస్థలకు తాకట్టు పెట్టడమనేది అనాలోచిత చర్య. ఉన్న భూములు తాకట్టు పెడితే కంపెనీలకు ఏమిస్తారు ? కొత్తగా మన యువతకు ఉద్యోగాలు ఎలా వస్తాయి ? ఇదీ ఆయన ట్వీట్ సారాంశం.బాగుంది.. విపక్షం అంటే ప్రశ్నించాలి. ప్రజల సంక్షేమం కోసం పోరాడాలి. ప్రస్తుతం బీఆర్ఎస్ నేత కేటీఆర్ కూడా తాను అదే చేస్తున్నానని అనుకుంటున్నారు. కానీ ఆయన.. వారి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో మర్చిపోయినట్టున్నారు. ఒక్కసారి కాస్త పాస్ట్‌లోకి వెళదాం. ఎకరం భూమి వంద కోట్లు పలికింది.. అనే హెడ్‌లైన్స్ మీరు వినే ఉంటారు. అప్పట్లో కోకాపేట్ ఫేజ్ 2 భూములను వేలం వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. ఇలా వేలం వేసి రూ.3 వేల కోట్లకు పైగా సమీకరించారు. వేలం అంటే ఈ భూములు ఆ రియల్ ఎస్టేట్ కంపెనీలకు అమ్మేసినట్టే కదా. మళ్లీ ఆ భూములు తిరిగి రావు.నిజానికి కేటీఆర్ చేస్తున్నవి అలిగేషన్స్ మాత్రమే. దానికి ఓ పేపర్‌లో వచ్చిన వార్తను బేస్ చేసుకున్నారు. ఇది నిజమా? కాదా? అన్నది ఇంకా తేలలేదు. ఫర్ సపోజ్.. నిజమే అనుకుందాం. నిధుల సమీకరణకు రేవంత్ సర్కార్ భూములను తాకట్టు పెడుతుందనే అనుకుందాం. మరి తాకట్టు బెటరా? వేలం బెటరా? ఇది ప్రజలతో పాటు.. కేటీఆర్ గారే ఆలోచించాలి.కేటీఆర్ ఏం చెబుతున్నారంటే.. వేలం మంచిది.. ఎందుకంటే భూములు కంపెనీలకు లేదా రియల్ ఎస్టేట్ సంస్థలకు పర్మినెంట్‌గా ఇచ్చేయొచ్చు. అదే తాకట్టు అయితే మళ్లీ ఆ భూములను ప్రభుత్వం తీసుకుంటుంది కాబట్టి అది నేరం. వేలం మంచింది.. ఎందుకంటే పర్మినెంట్‌గా అమ్మేసి కేవలం 5 వేల కోట్ల వరకు సమీకరించవచ్చు. అదే తాకట్టు పెట్టి 10 వేల కోట్లు సమీకరించి.. తిరిగి ఇచ్చేసి మళ్లీ భూములను తీసుకోవడం నేరం. వేలం మంచిది.. సొంత లేదా అనుచరవర్గానికి చెందిన వారికి ఖరీదైన భూములను అప్పగించవచ్చు. అదే తాకట్టు పెట్టి ప్రజల సంక్షేమం కోసం నిధులను సమీకరిస్తే నేరం. పెరిగిన విలువకు తగ్గట్టుగా తాకట్టు పెట్టి నిధులు సమీకరించుకోవడం బెటరా? ఇంకా సింపుల్‌గా చెప్పాలంటే.. మీ దగ్గర బంగారం ఉంది.. దానిని అమ్ముకొని డబ్బు తెచ్చుకుంటారా? లేక దానిని తాకట్టు పెట్టి డబ్బు తెచ్చుకుంటారా? ఈ చిన్న విషయం అర్థమైతే.. కేటీఆర్ చేసిన ట్వీట్‌లో ఎంత తప్పు ఉందో మీకు అర్థమవుతోంది. గతంలో అంటే సింగరేణి కోల్ మైన్స్ వేలం సమయంలో కూడా మీరు ఇలానే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. అసలు బీఆర్ఎస్ హయాంలో కోల్ మైన్స్ వేలమే జరగలేదని చెప్పే ప్రయత్నం చేశారు. బీఆర్ఎస్ హయాంలో మీ అనుచరగణానికి చెందని కంపెనీలకు గనులను అప్పగించేందుకు వేలంలో పాల్గొనకుండా ఉన్నది నిజం కాదా? ఈ విషయాన్ని అప్పుడు దాచి ప్రజలను తప్పుదోవ పట్టించారు. ఇప్పుడేమో.. ఇలా వేలానికి, తాకట్టుకు తేడా తెలియకుండా మరోసారి ప్రజల్లో లేని ఆలోచనలను పుట్టిస్తున్నారు.తప్పులను ఎత్తిచూపాలి.. ప్రశ్నించాలి.. అందులో ఎలాంటి తప్పు లేదు. కానీ లేని తప్పును ఎత్తి చూపి.. మీరు తప్పులో కాలేసి.. ప్రజలను తప్పుదోవ పట్టిస్తా అంటే మాత్రం అస్సలు కుదరదు. ఎందుకంటే ప్రజలంతా తెలివితక్కువ వారు కాదు.

# కార్మికుల సొమ్ము దర్జాగా దోపిడీ!




హైదరాబాద్, జులై 12 : బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫర్ బోర్డు(బీఓసీడబ్ల్యూడబ్ల్యూ) యాక్ట్ 1996 ప్రకారం, ఏదైనా భవనం నిర్మాణంలో ఉంటే, ఒక శాతం సెస్‌ను వెల్ఫేర్ బోర్డుకు బదులాయించాలి. తెలంగాణలో ఏటా రూ.500 కోట్ల వరకు కార్మికుల కటుంబాలకు ఖర్చు పెట్టేందుకు ఆ ఆదాయం సమకూరుతుంటుంది. అయితే, ఇదే అదునుగా కార్మికుల సొమ్ముని దర్జాగా దోచేశారు. అందుకు రక్త పరీక్షల స్కీమ్ వెనుక జరిగిన స్కామ్ ఉదాహరణ. బయటకు అన్నీ పక్కాగా కనిపించినా, అనేక లొసుగులతో కొట్లాది రూపాయలు కొల్లగొట్టారు. డిజిటల్ ఇండియా స్కీమ్‌ని వాడుకుంటూ కొత్త పంథాలో స్కామ్‌కు తెరతీశారు.నవంబర్ 14, 2022. జీవో 20ని బీఓసీడబ్ల్యూడబ్ల్యూకి హెల్త్ స్క్రీనింగ్ స్కీమ్ అంటూ తీసుకొచ్చారు. పారదర్శకంగా ఉండేందుకు సెంట్రల్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎస్‌సీ(కామన్ సర్వీస్ సెంటర్) ద్వారా పీపీపీ మోడల్‌లో ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. సీజీహెచ్ఎస్ రేట్ల ప్రకారమే టెస్టులు చేయాలని రికమండేషన్ చేశారు. 22 టెస్టులకు గాను రూ.3,256 ఇవ్వాల్సిందిగా నిర్ణయించారు. ఈ రేటుతోనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రైవేట్ హాస్పిటల్స్ వైద్యం అందిస్తాయి. అయితే, తెలంగాణలో ఎలాంటి సెంటర్స్ లేకుండానే, అనుభవం లేని కంపెనీకి కేవలం కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టబెట్టడం వెనకాలే స్కామ్‌కి తెరలేపారు. పథకాలపై అవగాహన లేకుండా ఉండే కార్మికులని టార్గెట్ చేసుకుని స్కీమ్ అమల్లో స్కామ్ చేశారు.డిజిటల్ ఇండియా పథకంలో మొత్తం సీఎస్‌సీ ద్వారానే అమలు చేస్తారు. ఢిల్లీలో కంపెనీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి, ముంబైలో హెడ్ ఆఫీస్ ఉంటుంది. వీరికి మహారాష్ట్ర ప్రభుత్వంతో చేసిన అనుభవం ఉందని అంటున్నా, అక్కడ హిందూ ల్యాబ్స్ అనే సంస్థ ఇలాంటి పథకాలకు సర్వీస్‌లు అందిస్తోంది. కానీ, సీఎస్‌సీ పేరు ఉంటే ఎవరికీ అనుమానం రాదనే ఉద్దేశంతో కూడా ఈ పేరుతో తెలంగాణలో అమలు చేద్దామని అనుకున్న 3 నెలల ముందే కంపెనీ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అప్పటికి తెలంగాణలో ఒక్క ల్యాబ్ కూడా లేదు. ఈ కాంట్రాక్ట్ దక్కించుకున్న తర్వాత 6 నెలల్లో ల్యాబ్స్‌ని ఏర్పాటు చేసుకునేందుకు సమయం తీసుకున్నారు. దీనికి తోడు ప్రతి లేబర్‌కి కాల్ చేసి టెస్టులకు ఒత్తిడి చేశారు. ఇప్పటి వరకు 14 లక్షల కార్మికుల్లో 11 లక్షల మందికి టెస్టులు చేశారు. ఇవి నాణ్యత లేనివిగా కార్మికులు భావిస్తున్నారు. ఈసీజీ తీయకుండానే పంపిస్తున్నారని ఫిర్యాదులు కూడా ఉన్నాయి. ఇలా అనేక లోపాలతో వందల్లో ఖర్చుకు వేలల్లో తీసుకుంటూ, తక్కువ స్టాఫ్‌తో క్యాంపులు ఏర్పాటు చేసి ఫోటోలు అప్ లోడ్ చేస్తున్నారని సీపీఎం నేత శ్రీనివాస్ ఆరోపిస్తున్నారు. ఇన్ డైరెక్ట్‌గా ప్రైవేట్ హాస్పిటల్స్‌కి మేలు చేసేలా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ స్కీమ్‌లో ఎక్కువ మొత్తంలో మనీ మిస్ యూజ్ అవుతోందని గుర్తించింది. ఆ డబ్బుతో కార్మికుల పిల్లలకు ప్రత్యేక స్కాలర్ షిప్స్ ఇస్తూ విద్యను ప్రోత్సహిస్తోంది. ఇదే టెస్టులను ప్రైవేట్ ల్యాబ్‌లో కేంధ్ర ప్రభుత్వ ఉద్యోగులకు అయ్యే ఖర్చుతోనే బిల్స్ క్లెయిమ్ చేస్తున్నారు. అనవసరంగా టెస్టులు చేసి ప్రైవేట్ హాస్పిటల్స్‌కి పంపిస్తున్నారని అక్కడి స్కామ్‌తో తేలింది. దీంతో తెలంగాణలో కూడా కొత్త సర్కార్ ఈ పథకంపై పునరాలోచించాలనే డిమాండ్ పెరుగుతోంది.తెలంగాణ రాష్ట్రం అవిర్భవించాక పంపకాల్లో లేబర్ సెస్ మొత్తంలో రూ.1,463 కోట్లను పీవీ మురళీ సాగర్ అక్రమంగా ఏపీ ప్రభుత్వ అకౌంట్స్‌కి బదిలీ చేశారు. అక్టోబర్ 29, 2014న ఎలాంటి లెక్కలు తేలకుండానే, రేషియో ప్రకారం తెలంగాణకు రూ.609 కోట్లు రావాల్సి ఉండగా ఎలాంటి అనుమతులు లేకుండానే చెక్కులు జారీ చేశారు. దీనిపై తెలంగాణ కమిషనర్ చిక్కడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎఫ్ఐఆర్ 560/2014 కేసు నమోదు చేసి, అకౌంట్స్‌ని ఫ్రీజ్ చేశారు. అయితే, ఈ వివాదం ముగించేందుకు ఈమధ్య కలిసిన ఇరు రాష్ట్రాల సీఎంల మీటింగ్ ఎజెండాలో చేర్చారు. కానీ, డిస్కషన్ చేయకుండానే వదిలేశారు.అభం, శుభం తెలియకుండా కాయ కష్టాన్నే నమ్ముకుని బిల్డింగ్, కన్‌స్ట్రక్షన్ పనులు చేసుకునే కార్మికుల సెస్ సొమ్ముపైనే అందరి దృష్టి ఉంటుంది. ప్రతి నిర్మాణ రంగంలో లేబర్‌కి ఒక శాతం సెస్‌ల రూపంలో కంపెనీల నుంచి చెల్లించాలి.

# గులాబీ నేతల్లో మౌనం....

హైదరాబాద్, జులై 12 : పదేళ్ల అధికారం తర్వాత ప్రతిపక్షంలో కూర్చున్న భారత రాష్ట్ర సమితికి ఫిరాయింపుల భయం పట్టుకుంది. ఒక్కొక్కరుగా ఎమ్మెల్యేలు చేజారిపోతున్నారు. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. త్వరలో లెజిస్లేటివ్ పార్టీని విలీనం చేసుకుంటామంటూ కాంగ్రెస్ సవాల్ చేస్తోంది. ఇంకోవైపు పార్టీ అధినేత కేసీఆర్ చుట్టూ కేసుల ఉచ్చు బిగిసుకుంటోంది. మరోవైపు ఎమ్మెల్సీ కవిత ఇంకా బెయిల్ రాక జైల్లోనే ఉండాల్సిన పరిస్థితి. రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలో ఉన్న రెండు పార్టీలకు బీఆర్ఎస్ ప్రత్యర్థిగా ఉంది. దీంతో ఈ రానున్న రోజులు మరింత పార్టీకి గడ్డుకాలంగా కనివిస్తుందని పార్టీ వర్గాలే గుసగుసలాడుకుంటున్నాయి.ఇన్ని పరిణామాల మధ్య పార్టీ కీలక నేతలు కేటీ రామారావు, హరీష్ రావు వారం రోజుల పాటు ఢిల్లీలోనే మకాం వేశారు. కవిత మెయిల్ కోసం న్యాయవాదులతో చర్చలు అంటూ బయటకు చెప్తున్నా, అసలు కారణం వేరే ఉందని పార్టీలో తీవ్రంగా చర్చ జరుగుతుంది. బీజేపీతో పొత్తు వైపుగా బీఆర్ఎస్ వెళుతుందని మరో వైపు బయట ప్రచారం జరుగుతుంది. అసలు ఢిల్లీలో ఆ ఇద్దరు నేతలు ఎవరిని కలిశారు ఎవరితో సంప్రదింపులు జరిపారు అన్నదీ సస్పెన్స్ గానే మిగిలింది. అటు ఢిల్లీ నుంచి రాగానే ఆ ఇద్దరు నేతలు వరుసగా రెండు రోజుల నుంచి ఫామ్ హౌస్ లో ఉన్న కేసీఆర్ తో భేటీ అయ్యారు. రోజంతా ఢిల్లీ పరిణమాలపై చర్చలు జరుపారు.తాజా రాజకీయ పరిణామాలను బట్టి చూస్తే, ఇప్పుడు బీఆర్ఎస్ ముందున్న సవాలు రెండు. ఒకటి పార్టీని కాపాడుకోవడం, పార్టీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడం. రెండు కేసుల నుంచి బయటపడడం, కొత్తగా రాబోయే కేసులను ఎదుర్కోవడం. ఈ రెండు అంశాలపైనే రెండు రోజులుగా తీవ్రమైన చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ భవిష్యత్తును కాపాడుకుని, ఎమ్మెల్యేలు చేజారుతున్న కిందిస్థాయి క్యాడర్‌ను కాపాడుకోవాలని ఆలోచన. మరోవైపు ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలు తీవ్రతరం చేయాలి. కలిసి వచ్చే పార్టీలు సంఘాలతో ఒక వేదిక క్రియేట్ చేయాలనేది మరో ఆలోచనగా కనిపిస్తోంది.వీటన్నిటితోపాటు ప్రభుత్వం వేసిన రెండు కమిషన్లతోపాటు రాబోయే రోజుల్లో మరిన్ని అంశాలపై ఇంకొన్ని కేసులు బీఆర్ఎస్‌కు ఛాలెంజ్‌గా మారనున్నాయి. వాటిని కూడా సమర్థవంతంగా ఎదుర్కొని అవినీతి మరకలు పార్టీకి అంటకుండా చూసుకోవడం ఇప్పుడున్న పెద్ద సవాల్. ఈ రెండు అంశాలపైన త్వరలో అత్యంత కీలక నిర్ణయాలు ఉంటాయని పార్టీలో అంతా భావిస్తున్నారు.


# మల్లారెడ్డి మాస్టర్ ప్లాన్ ఏంటీ

హైదరాబాద్, జులై 12 : తెలంగాణ రాజకీయాల్లో మాస్ లీడర్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే నేత మాజీ మంత్రి మల్లారెడ్డి. మాస్ మల్లన్నగా అందరూ ముద్దుగా పిలుచుకునే మల్లారెడ్డి తన రాజకీయ జీవితాన్ని కీలక మలుపు తిప్పాలని నిర్ణయించుకున్నారట. స్వతహాగా వ్యాపారవేత్త అయిన మల్లారెడ్డి విద్యాసంస్థల అధినేతగా బాగా ఫేమస్ అయ్యారు. ఇక 2014లో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి.. తన క్రేజ్ ను మరింత పెంచుకున్నారు. మల్లారెడ్డి అంటేనే ఓ బ్రాండ్‌గా అందరికీ గుర్తిండిపోయారు. 2014లో తొలిసారిగా మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన మల్లారెడ్డి? ఆ తర్వాత బీఆర్ఎస్ గూటికి చేరి? రాష్ట్రమంత్రి కూడా అయిపోయారు.ఇక గత ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచినా, బీఆర్ఎస్ ఓడిపోవడంతో మల్లారెడ్డికి కష్టాలు ఎక్కువయ్యాయి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన మల్లారెడ్డి అప్పట్లో విసిరిన చాలెంజ్ లతో ప్రత్యర్థుల సంఖ్యను పెంచుకున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో వ్యక్తిగతంగా కూడా మల్లారెడ్డికి పొసగకపోవడంతో ఇప్పుడు రాజకీయంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ ఓడిపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వానికి టార్గెట్‌గా మారడంతో అండ కోసం ఎదురుచూసిన మల్లారెడ్డి బీజేపీలో చేరాలని? ఆ పార్టీతో టచ్ లోకి వెళ్లారని ప్రచారం జరిగింది. కానీ, మల్లారెడ్డికి బీజేపీలో చేర్చుకునే విషయంలో సానుకూల స్పందన లేకపోవడంతో మరింత ఇబ్బందులు పెరిగిపోయాయట. ఐతే ఈసారి మల్లారెడ్డి వేసిన ప్లాన్‌తో మొత్తం తెలంగాణ రాజకీయం రక్తి కట్టేలా కన్పిస్తోందప్రస్తుతం మల్లారెడ్డితోపాటు ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి కూడా ఎమ్మెల్యేలుగా ఉన్నారు. బీఆర్ఎస్ ఓటమి తర్వాత ఈ ఇద్దరూ తొలుత కాంగ్రెస్‌లోకి వెళ్లాలని భావించారు. కానీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోనే విభేదాలు ఉండటంతో ఆ పార్టీ నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదని ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో మల్లారెడ్డి విద్యాసంస్థల్లో ఆక్రమణల తొలగింపునకు ప్రభుత్వం పూనుకోవడం, వరుసగా కేసులు నమోదు చేయిస్తుండటం, తన నియోజకవర్గంలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కౌన్సిలర్లు, కార్పొరేటర్లను కాంగ్రెస్ లో చేర్చుకుంటూ తనను ఒంటరిని చేయాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తుండటం వల్ల? హస్తం పార్టీతో చేతులు



కలపాలనే ఆలోచనను విరమించుకున్నారు మల్లారెడ్డి.ఆ తర్వాత కమలం గూటికి చేరేందుకు ప్రయత్నించారు. కావాలంటే రాజీనామా చేసైనా బీజేపీ తరఫున పోటీ చేసి గెలుస్తానంటూ ఆఫర్ కూడా ఇచ్చారట. అయితే కారణమేదైనా బీజేపీ నుంచి కూడా రెడ్ సిగ్నలే పడింది. ప్లాన్ ం కింద కాంగ్రెస్, ప్లాన్ ఃగా బీజేపీని ఎంచుకున్న మల్లారెడ్డి.. ఆ రెండు పార్టీల నుంచి ప్రతికూల స్పందనే ఎదురవడంతో ఈ సారి గమ్మత్తైన ప్లాన్ వేశారు. అదే తన పొలిటికల్ కెరీర్‌ను ప్రారంభించిన టీడీపీలో చేరడం ద్వారా తన రాకను అడ్డుకున్న కాంగ్రెస్, బీజేపీ నేతలకు ఒకేసారి చెక్ చెప్పాలని భావిస్తున్నారు మల్లారెడ్డి.తెలంగాణలో టీడీపీకి పెద్దగా బలం లేకపోయినా, తనకు ప్రభుత్వం నుంచి ఇబ్బందులు లేకుండా ఉండాలంటే టీడీపీలో చేరడం కూడా మంచిదే అన్న ఆలోచనలో పడ్డారు మల్లారెడ్డి.

# ఎక్కువ పనిగంటలా.. మరణాన్ని ఆహ్వానించడమే : ప్రముఖ న్యూరాలజిస్ట్



అంతర్జాతీయంగా భారత్ ధీటైన పోటీ ఇవ్వాలంటే మన యువత వారానికి 70 గంటలు పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని గత ఏడాది అక్టోబర్‌లో ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు, టెక్ దిగ్గజం నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర వివాదానికి దారి తీసి విషయం తెలిసిందే. మూర్తి వ్యాఖ్యలను పలువురు సమర్ధించగా.. మరికొందరు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో ఎక్కువ గంటలు పనిచేయడం వల్ల కలిగే అనర్థాలను టాప్ న్యూరాలజిస్ట్ ఒకరు తాజాగా వివరించారు. ఎక్కువ సేపే పనిచేయడం వల్ల ప్రమాదాలను కొని తెచ్చుకోవడమే అని తెలిపారు. ఇలా చేయడం అకాల మరణాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. అనేక శాస్త్రీయ అధ్యయనాలను ఉటంకిస్తూ ఎక్కువ గంటలు పనిచేయడం వల్ల కలిగే అనర్థాలను హైదరాబాద్‌లోని ఇంద్రప్రస్థ అపోలో హాస్పిటల్స్‌కు చెందిన టాప్ న్యూరాలజిస్ట్ సుధీర్ కుమార్ ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా వివరించారు. ఎక్కువ గంటలు పనిచేయడం వల్ల తీవ్రమైన వ్యాధులు, అకాల మరణాలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. 'వారానికి 55 లేదా అంతకంటే ఎక్కువ గంటలు పని చేయడం వల్ల 35 శాతం ఎక్కువ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. 35-40 గంటలు పని చేయడంతో పోలిస్తే ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్‌తో మరణించే ప్రమాదం 17 శాతం ఎక్కువ. వారానికి 55 గంటలు పనిచేయడం వల్ల ఏటా 8 లక్షల మందికిపైగా మరణిస్తున్నారు. సుదీర్ఘ పని గంటలతో అధిక బరువు, ప్రీడయాబెటిస్, టైప్ -2 మధుమేహం వంటివి పెరుగుతాయి. ఇది అనేక వ్యాధులకు, ముందస్తు మరణానికి దారితీస్తుంది.

# హైబ్రిడ్‌పై పన్ను సంగతేంటి?..




హైదరాబాద్, జూలై 12 : ఉత్తరప్రదేశ్ (యూపీ) తరహాలో తెలంగాణలోనూ హైబ్రిడ్ కార్లపై రోడ్ ట్యాక్స్‌ను మినహాయించాలనే డిమాండ్ రోజురోజుకూ పెరుగుతున్నది. దీనివల్ల ఒక్కో కారు ఆన్‌రోడ్ ధర సుమారు రూ.2 నుంచి 3 లక్షలదాకా తగ్గే అవకాశం ఉండటంతో కొనుగోలుదారులు వేచిచూసే ధోరణిని అవలంభిస్తున్నారు. ఇక కొందరైతే యూపీ వెళ్లి కారు కొనేందుకూ ఆసక్తి చూపుతున్నారంటే అతిశయోక్తి కాదు. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.10 లక్షలు ఖర్చయ్యే వాహనాలకు రోడ్ ట్యాక్స్ 12 శాతంగా ఉన్నది. ఆపై ధర పలికితే 14 శాతం వసూలు చేస్తున్నారు. మారుతీ సుజుకీ, టయోటా వంటి కంపెనీలు కొన్ని హైబ్రిడ్ మాడల్ కార్లను విక్రయిస్తున్నాయి. వీటి ధరలు రూ.10 లక్షలపైనే ఉండటంతో రోడ్ ట్యాక్స్ రూ.2-3 లక్షల వరకు ఉంటున్నది. కాగా, బ్యాటరీ ఆధారిత ఎలక్ట్రిక్ మోటర్‌తోపాటు పెట్రోల్ లేదా డీజిల్ ఇంజిన్‌ల ద్వారా నడిచే అవకాశం ఉండటం ఈ హైబ్రిడ్ కార్ల ప్రత్యేకత. దీనివల్ల మైలేజీ ఎక్కువగా ఉండటమేగాక, కాలుష్యం కూడా తక్కువగా ఉంటున్నది. అందుకే యూపీ సర్కారు ఈ నెల 1 నుంచి హైబ్రిడ్ కార్లపై రోడ్ ట్యాక్స్‌ను తొలగించింది. దీంతో అక్కడ హైబ్రిడ్ కార్ల విక్రయాలు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. దేశ రాజధాని నగరం ఢిల్లీకి దగ్గరగా ఉన్న గ్రేటర్ నోయిడాలోనైతే నెలనెలా పెద్ద ఎత్తున అమ్మకాలు నమోదవుతున్నాయి. గతంతో పోల్చితే ఇప్పుడు హైబ్రిడ్ కార్ల రిజిస్ట్రేషన్లు 50 శాతానికి పెరిగినట్టు వాహన పరిశ్రమ ప్రతినిధులూ చెప్తున్నారు. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ అయ్యే తొలి 5,000 విద్యుత్తు ఆధారిత (ఈవీ) కార్లకు రిజిస్ట్రేషన్ చార్జీల నుంచి మినహాయింపునిచ్చారు. కానీ ఈ సంఖ్య ఎప్పుడో దాటిపోయింది. దీంతో ఇప్పుడు ఎలక్ట్రిక్ కార్లకూ మామూలుగానే రిజిస్ట్రేషన్ చార్జీలను వసూలు చేస్తున్నారు. అయితే మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఈవీల రిజిస్ట్రేషన్‌పై పన్ను మినహాయింపు ఉండటంతో చాలామంది అక్కడ కార్లను కొనుగోలు చేస్తున్నట్టు ఆటో ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నాయి. తెలంగాణలోనూ ఎలక్ట్రిక్, హైబ్రిడ్ కార్లపై రిజిస్ట్రేషన్ చార్జీలను పూర్తిగా మినహాయించాలని కోరుతున్నారు. దీనివల్ల కాలుష్యం గణనీయంగా తగ్గడమేగాక, వాహన విక్రయాలూ పెరుగుతాయంటున్నారు. మరి దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.

# ఆ రాష్ట్రంలో 4,400 ప్రభుత్వ పాఠశాలలు మూసివేత.



విద్యార్థుల నమోదు తక్కువగా ఉన్నందున జమ్మూ అండ్ కాశ్మీర్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే 4,400 పాఠశాలలు మూసిపడ్డాయి. మీడియా నివేదికల ప్రకారం.. ఈ ప్రాంతంలోని 23,117 ప్రభుత్వ పాఠశాలల్లో 4,394 యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ డేటా నుండి తొలగించబడినట్లు నివేదికలు. విద్యార్థుల నమోదు తక్కువగా ఉన్నందున జమ్మూ అండ్ కాశ్మీర్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే 4,400 పాఠశాలలు మూసిపడ్డాయి. మీడియా నివేదికల ప్రకారం.. ఈ ప్రాంతంలోని 23,117 ప్రభుత్వ పాఠశాలల్లో 4,394 యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ డేటా నుండి తొలగించబడినట్లు నివేదికలు పేర్కొన్నాయి. కాశ్మీర్ అబ్జర్వర్ నివేదిక ప్రకారం, తక్కువ లేదా విద్యార్థుల నమోదు లేని పాఠశాలలు సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలతో విలీనం అయ్యాయి. పాఠశాల విద్యా శాఖ 1,200 పైగా విద్యార్థుల నమోదు తక్కువగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను గుర్తించింది ప్రభుత్వం. పరివాహక ప్రాంతాలు, విద్యార్థుల సాధ్యాసాధ్యాల ఆధారంగా వాటి విలీనాన్ని ప్రతిపాదించింది. ఏప్రిల్ 2022లో డిపార్ట్‌మెంట్ 720 ప్రభుత్వ ఆధీనంలోని పాఠశాలలను సరిపోని విద్యార్థుల నమోదుతో విలీనం చేసే ప్రణాళికలను ప్రకటించింది. ప్రాథమిక పాఠశాలు ఎక్కువగా ప్రభావితమయ్యాయి. మొత్తం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల సంఖ్య దాదాపు 30 శాతం తగ్గింది. విలీనాల తరువాత ఇప్పుడు 12,977 పాఠశాలు ఉండగా, ఈ నిర్ణయం తర్వాత 8,966 పాఠశాలలకు చేరాయి. అదనంగా, 392 ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు, మూడు ఉన్నత పాఠశాలలు, ఒక ఉన్నత పాఠశాల జాబితా నుండి తొలగించారు. 5,688 ప్రైవేట్, ఇతర విద్యా సంస్థలలో ప్రస్తుతం 5,555 మాత్రమే పనిచేస్తున్నాయని డేటా చెబుతోంది. జమ్మూ కాశ్మీర్‌లో గతంలో 28,805 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉండేవి. ఈ సంఖ్య ఇప్పుడు 24,279 పాఠశాలలకు చేరుకుంది. ఇది 4,526 పాఠశాలల గణనీయమైన తగ్గింపును సూచిస్తుంది. 2020-22 మధ్యకాలంలో గుజరాత్ ప్రభుత్వం 90 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మూసివేసి దాదాపు 500 పాఠశాలలను విలీనం చేసిందని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక తెలిపింది. రాష్ట్రం గతంలో 2013-2019లో విద్యార్థులు తక్కువ సంఖ్యలో పాఠశాలలను విలీనం చేయడానికి, మూసివేయడానికి ప్రయత్నించింది. అయితే, నిరసనలు, బలమైన రాజకీయ వ్యతిరేకత కారణంగా మునుపటి ప్రయత్నాలు విరమించుకుంది. గత నెలలో, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అలోక్ కుమార్ కాశ్మీర్ న్యూస్ అబ్జర్వర్‌తో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థి ఉపాధ్యాయుల నిష్పత్తి సక్రమంగా లేని కారణంగా అనేక ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడానికి దారితీసిందని చెప్పారు. పాఠశాలల తగ్గింపుకు విద్య నాణ్యతతో సంబంధం లేదు.. ఆ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థుల నమోదు లేదు.. అలాగే మానవ వనరుల పరంగా మౌలిక సదుపాయాలు విస్తరించాయి అని కుమార్ చెప్పారు. జమ్మూలో చాలా పాఠశాలలకు తగిన మౌలిక సదుపాయాలు లేవని, ముఖ్యంగా పాఠశాలలు కోడింగ్ ప్రోగ్రామ్‌ల వంటి కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం ప్రారంభించినందున వాటిని అప్‌డేట్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

# ఈ బడ్జెట్‌లో బీహార్‌కు ప్రత్యేక రాష్ట్ర హోదా రావడానికి పెద్ద కారణాలు ఇవే!




నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ నుండి ఈసారి బీహార్‌కు ఏమి లభిస్తుందనే ప్రశ్న చర్చనీయాంశమైంది. ప్రత్యేక రాష్ట్ర హోదాపై అతిపెద్ద ప్రశ్న. గత 18 ఏళ్లుగా బీహార్ రాజకీయాల్లో ప్రత్యేక రాష్ట్ర అంశం ఆధిపత్యం చెలాయిస్తోంది. ప్రతిసారీ కేంద్ర బడ్జెట్‌లో దీని గురించి చర్చిస్తారు. కానీ ఈసారి 3 పెద్ద కారణాల వల్ల 2024 బడ్జెట్‌లో బీహార్‌కు ప్రత్యేక రాష్ట్ర హోదా లభిస్తుందని చెబుతున్నారు. బీహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. ఈ డిమాండ్ కనీసం 3 ఎన్నికలను ప్రభావితం చేసింది.

ప్రత్యేక హోదా డిమాండ్ వెనుక నాలుగు ప్రధాన కారణాలు ఉన్నాయి:

బీహార్‌లో 96 హోల్డింగ్స్ భూమి సన్నకారు, చిన్న రైతులకు చెందినవి. చాలా వరకు భూమి వరదల్లో మునిగిపోయింది. రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రతి సంవత్సరం 38 జిల్లాల్లో 15 జిల్లాలు వరదల బారిన పడుతున్నాయి.

2000 సంవత్సరంలో జార?ండ్ విడిపోయిన తర్వాత బీహార్ నుండి సహజ వనరులు, పరిశ్రమలు తుడిచిపెట్టుకుపోయాయి. కొత్త పెట్టుబడికి ఈ స్థితి చాలా ముఖ్యం. పరిశ్రమల కొరత కారణంగా బీహార్‌లో ఉపాధి పరిస్థితి చాలా దారుణంగా ఉంది. గత రెండు దశాబ్దాలలో బీహార్‌లో నిర్మాణం, రవాణా, కమ్యూనికేషన్, హోటళ్లు, రెస్టారెంట్లు, రియల్ ఎస్టేట్ రంగాలు ఖచ్చితంగా అభివృద్ధి చెందాయి. అయితే ఇది పెద్దగా ఉపాధిని సృష్టించలేదు. దీంతో బీహార్ నుంచి వలసలు గణనీయంగా పెరిగాయి.

బీహార్ కుటుంబాల్లో మూడింట ఒక వంతు ఇప్పటికీ దారిద్ర్యరేఖలోనే ఉన్నారు. వారికి మంచి ఇల్లు లేదా కనీస సౌకర్యాలు లేవు. ఈ ప్రాతిపదిక తలసరి ఆదాయం చట్రంలో సరిపోతుంది. అందుకే బీహార్‌కు ప్రత్యేక రాష్ట్ర హోదా ఇవ్వాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది.

ఒక రాష్ట్రానికి ప్రత్యేక రాష్ట్ర హోదా లభిస్తే, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మొత్తంలో 90% గ్రాంట్‌గా, 10% వడ్డీ లేకుండా రుణంగా పొందుతుంది. ఇది కాకుండా, ప్రత్యేక రాష్ట్ర హోదా పొందిన రాష్ట్రానికి ఎక్సైజ్, కస్టమ్, కార్పొరేట్, ఆదాయపు పన్ను మొదలైన వాటిలో కూడా రాయితీ లభిస్తుంది. ఇది కాకుండా, ప్రత్యేక రాష్ట్రాలు కేంద్ర బడ్జెట్‌లో ప్రణాళికా వ్యయంలో 30% పొందుతాయి.

బీహార్ ఈసారి ఆశ ఎందుకు పుట్టింది? 3 కారణాలు

ఎన్నికల ప్రభావం: 14 నెలల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే ఏడాది అంటే 2025లో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు ప్రతిపాదించారు. ఎన్నికల శంఖారావానికి ఇక 14 నెలలు మాత్రమే సమయం ఉంది. కేంద్రం ఇప్పటికిప్పుడు బీహార్‌కు ఈ హోదా ఇస్తే ఎన్నికల వరకు దాని ప్రభావం క్షేత్రస్థాయిలో కనిపిస్తుంది. ప్రత్యేక రాష్ట్రం కింద పన్ను మినహాయింపులు, ఇతర ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. దీని ప్రయోజనం ఆర్థిక సంవత్సరంలో మాత్రమే లభిస్తుంది. గస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీహార్‌లో బీజేపీ, జేడీయూలు అధికారంలో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో 2025 ఎన్నికల్లో ప్రత్యేక హోదా, దాని ప్రభావం క్షేత్రస్థాయిలో కనిపించకపోతే రెండు పార్టీలు నష్టపోయే అవకాశం ఉందని చెబుతున్నారు. 2020 ఎన్నికల్లో ఇరు పార్టీల కూటమి గట్టి పోటీలో విజయం సాధించింది.

కేంద్రంలో నితీష్ పార్టీ పాత్ర ముఖ్యం: 2005లో నితీష్ కుమార్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి బీహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. 2010లో నితీష్ కుమార్ దీనిపై పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఈ డిమాండ్‌కు సంబంధించి జేడీయూ బీహార్ నుంచి లక్షలాది మంది నుంచి సంతకాలు సేకరించి కేంద్రానికి పంపగా, నితీశ్ డిమాండ్‌లను కేంద్రం అప్పట్లో ఆమోదించలేదు. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. కేంద్రంలో నితీష్ కుమార్ పార్టీ పెద్ద పాత్ర పోషిస్తుంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నితీష్ కుమార్ మద్దతుతో నడుస్తోంది. అధికారానికి సంబంధించి నితీశ్ ఇప్పటి వరకు ఎలాంటి చర్చలు కూడా చేయలేదు. ఇలాంటి పరిస్థితుల్లో నితీశ్ పార్టీ దృష్టి మొత్తం ప్రత్యేక రాష్ట్ర హోదాపైనే ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ డిమాండ్‌కు సంబంధించి జేడీయూ తీర్మానం కూడా చేసింది.

ప్రత్యేక ప్యాకేజీతో కూడా పరిస్థితి మెరుగుపడలేదు: 2015లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం బీహార్‌కు రూ.1.25 లక్షల కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ఇచ్చినప్పటికీ, ఆ తర్వాత కూడా బీహార్‌లో పరిస్థితి మెరుగుపడలేదు. ఇటీవలి ఆర్థిక సర్వే నివేదిక ప్రకారం బీహార్‌లో మూడింట ఒక వంతు కుటుంబాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నాయి.

అదే నివేదిక ప్రకారం రాష్ట్రంలో 94 లక్షల కుటుంబాలు నెలవారీ ఆదాయం ఆరు వేల రూపాయల లోపు ఉన్నాయి. ఇది మాత్రమే కాదు, బీహార్‌లో ప్రభుత్వ ఉద్యోగాల్లో 1.57 శాతం మంది మాత్రమే ఉన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగిత రేటు 6.9 శాతానికి పైగా ఉంది.

ప్రత్యేక హోదా అనేది ఆర్థికంగా ఇచ్చే హోదా. ఆర్థికవేత్త గాడ్గిల్ కమిటీ సిఫార్సు మేరకు భారతదేశంలో దీన్ని ప్రారంభించారు. ఇప్పటి వరకు దేశంలోని 11 రాష్ట్రాలకు ప్రత్యేక హోదా వచ్చింది. వీటిలో తెలంగాణ, ఉత్తరాఖండ్, హిమాచల్, జమ్మూ, కాశ్మీర్, ఈశాన్య భారతదేశంలోని 7 రాష్ట్రాలు ఉన్నాయి.


గాడ్గిల్ కమిటీ నివేదికలో, ఈ పారామితులపై ప్రమాదంలో ఉన్న రాష్ట్రాలకు మాత్రమే ప్రత్యేక హోదా ఇవ్వాలని సిఫార్సు చేయబడింది.

# ఇకపై కన్ఫర్మ్ టికెట్ లేకుండా రైలు ప్రయాణం చేస్తే బాదుడే.. కొత్త రూల్స్ వచ్చేశాయ్!



న్యూఢిల్లీ, జులై 12: రైల్వే ప్రయాణికుల కోసం ఇండియన్ రైల్వే కొత్త విధివిధానాలను తీసుకొచ్చింది. నిత్యం తక్కువ ఖర్చుతో లక్షలాది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చే రైలు శాఖ టికెట్ బుకింగ్‌లో కొత్త రూల్స్ అమలు చేయనుంది. రైలు ప్రయాణానికి ముందస్తుగా బుక్ చేసుకునే రిజర్వేషన్ టికెట్ల విషయంలో రైల్వే శాఖ కఠిన నియమాలు తీసుకొచ్చింది. చాలామంది తమ ప్రయాణానికి నెల నుంచి రెండునెలల ముందుగానే టికెట్లను బుక్ చేసుకుంటూ ఉంటారు. అలాగే అత్యవసర సమయాల్లో ప్రయాణం కోసం తత్కాల్ టికెట్లను బుక్ చేసుకునే వెలుసుబాటును కూడా భారత రైల్వే ఇస్తుంది. కొన్ని సందర్భాల్లో టికెట్లు దొరకకపోతే.. వెయిటింగ్ టికెట్‌తోనే స్లీపర్, ఏసీ క్లాస్‌లలో ప్రయాణిస్తుంటారు. దీంతో ఆయా క్లాస్‌లో ప్రయాణించే వారికి ఇబ్బంది కలుగుతుంది. దీనికి పరిష్కారంగా పాటు భద్రత విషయంలోనూ రైల్వేశాఖకు సవాల్‌గా మారింది. నిజానికి, ఒక క్లాస్ టికెట్ కొనుగోలు చేసి.. మరో క్లాస్‌లో ప్రయాణించడం కూడా నేరం కింద పరిగణిస్తారు. తాజాగా ఈ విషయంలో రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వెయిటింగ్ టికెట్‌తో స్లీపర్, ఏసీ క్లాస్‌లో ప్రయాణించడం రద్దు చేసింది. అలా ఎవరైనా ప్రయాణిస్తూ పట్టుపడితే కఠిన చర్యలు తప్పవని రైల్వేశాఖ హెచ్చరించింది. కన్ఫర్మ్ టికెట్ లేకుండా ఏసీ, స్లీపర్ కోచ్‌లో ప్రయాణిస్తే జరిమానాతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు రైల్వేశాఖ తాజాగా కఠిన నిబంధనలు జారీ చేసింది. ఇకపై వెయిటింగ్ టికెట్‌తో స్లీపర్ కోచ్‌లో ప్రయాణం చేస్తె దొరికితే రూ.250 జరిమానా విధిస్తారు. ఏసీ కోచ్‌లో పట్టుబడితే రూ.440 వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. దీనితో పాటు ఆ తర్వాత స్టేషన్ నుంచి అమలయ్యే ఛార్జీలను కూడా కలిపి వసూలు చేస్తారట. జరిమానా చెల్లించకుంటే రైల్వే యాక్ట్‌లోని సెక్షన్ 137 ప్రకారం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కొందరు టికెట్లు కన్ఫర్మ్ చేసుకోకుండానే స్లీపర్, ఏసీ కోచ్‌లలో ఎక్కి ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్నారు. ఇండియన్ రైల్వే తాజా నిర్ణయంతో కన్ఫర్మ్ టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులకు ఊరట కలిగినట్లైంది. ఏసీ క్లాస్‌లో ఇలాంటి ఘటనలు తక్కువగా జరిగినీ.. స్లీపర్ క్లాస్‌లో మాత్రం నిత్యం ఈ తరహా దృశ్యాలు కనిపిస్తూనే ఉంటాయి.

# ఈ రోజు వివాహ బంధంతో ఒక్కటి కానున్న అనంత్-రాధిక.. ముంబైకి చేరుకుంటున్న అతిధులు.



ఆసియాలోనే అత్యంత సంపన్నుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధిక మర్చంట్‌ల వివాహం ఈ రోజు ఘనంగా జరగనుంది. ఈరోజు రాత్రి 9.30 గంటలకు ముంబైలోని జియో వరల్డ్ సెంటర్‌లో ఇద్దరూ పెళ్ళితో ఒక్కటి కానున్నారు. ఇప్పటికే వీరి పెళ్లికి సన్నాహాలు దాదాపు పూర్తయ్యాయి. అంతేకాదు ఈ వివాహ వేడుకలో పాల్గొనడం కోసం బాలీవుడ్-హాలీవుడ్ తారలు, ప్రపంచంలోని చాలా మంది వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు ముంబైకి చేరుకుంటున్నారు. మరి అనంత్-రాధికలను ఆశీర్వదించనున్న అతిథి జాబితాలో ఎవరెవరు ఉన్నారో తెలుసా..! భారతీయ అపర కుబేరుడు ముఖేష్ అంబానీ తన కుమారుడి వివాహానికి ప్రధాని నరేంద్ర మోడీని, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీని కూడా ఆహ్వానించారు. అయితే ఈ ఇరు నేతలిద్దరూ ఈ పెళ్లి వేడుక్కి హాజరుకానున్నారా లేదా అన్న విషయంపై ఇంకా క్లారిటీ లేదు. కాగా బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్, ప్రముఖ సెలబ్రిటీ కిమ్ కర్దాషియాన్ ముంబై చేరుకున్నారు.

అనంత్ అంబానీ వివాహ అతిథి జాబితా


శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ సీఈఓ హాన్ జోంగ్-హీ కూడా అనంత్ అంబానీ రాధిక మర్చంట్ వివాహానికి హాజరు కావడానికి ముంబై చేరుకున్నారు. ఈ పెళ్లికి అతిథి జాబితాలో బ్రిటిష్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హిల్లరీ క్లింటన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఉద్ధవ్ థాకరే, ఆదిత్య థాకరే, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎం. స్టాలిన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీలు కూడా ఉన్నారు.

సూర్యాస్తమయం కలలో కనిపిస్తే స్వప్నశాస్త్ర ప్రకారం అర్థం ఏమిటంటే

బాలీవుడ్ స్టార్స్ గురించి చెప్పాలంటే, షారుక్ ఖాన్, అమీర్ ఖాన్, సల్మాన్ ఖాన్, అమితాబ్ బచ్చన్, అక్షయ్ కుమార్, రణవీర్ సింగ్, కత్రినా కైఫ్, విక్కీ కౌశల్, షాహిద్ కపూర్, అలియా భట్, రణబీర్ కపూర్ కూడా అనంత్ రాధికల వివాహానికి హాజరుకానున్నట్లు తెలుస్తోంది. క్రీడా ప్రపంచం నుంచి డేవిడ్ బెక్‌హామ్, కెప్టెన్ కూల్ మహేంద్ర సింగ్ ధోనీలు కూడా ఈ వివాహానికి హాజరై పెళ్లి వేడుకలో సందడి చేయనున్నారు.

పెళ్లి వేడుకకి సంబంధించిన షెడ్యూల్

అనంత్ అంబానీ, రాధికల పెళ్లికి సంబంధించిన పూర్తి షెడ్యూల్ కూడా రిలీజైంది. అనంత్ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఊరేగింపు మధ్యాహ్నం 3 గంటలకు జియో వరల్డ్ సెంటర్‌కు చేరుకుంటారు. దీని తరువాత సంప్రదాయం ప్రకారం వివాహ క్రతువు నిర్వహిస్తారు. కాగా అనంత్, రాధిక లు సప్తపదితో ఒక్కయ్యే ముహర్తం రాత్రి 9:30 గంటలకు నిర్ణయించబడింది.




# శంకర్, కమల్ హాసన్ కాంబినేషన్ 'భారతీయుడు 2'



తమిళ దర్శకుడు ఎస్ శంకర్ సినిమా అంటేనే సినిమా ప్రేక్షకుల్లో ఒక ఆసక్తి ఉంటుంది. ఎందుకంటే అతను ఒక సామాజిక సమస్యని తీసుకొని, ఆ సమస్యని వ్యాపారాత్మకమైన అంశాలు జోడించి తన సినిమాలో చూపిస్తూ వుంటారు. అతని సినిమాలు 'జెంటిల్ మాన్', 'ప్రేమికుడు', 'భారతీయుడు', 'జీన్స్', 'ఒకే ఒక్కడు', 'బాయ్స్', 'అపరిచితుడు', 'శివాజీ', ఇలా అన్ని సినిమాలలో ఒక సామజిక సమస్యని ఎట్టి చూపుతూ వ్యాపారాత్మక అంశాలు జోడించి ప్రేక్షకులని రంజింప చేసాడు. అలాంటి సినిమాలలో 'భారతీయుడు' ఒకటి. కమల్ హాసన్ ద్విపాత్రాభినయానం చేసిన ఈ సినిమా 28 సంవత్సరాల క్రితం వచ్చింది, అప్పట్లో సంచలనం సృష్టించింది. అవినీతిని అంతమొందించే సేనాపతిగా కమల్ హాసన్ అద్భుతమైన నటన కనపరిచారు. ఇప్పుడు ఆ 'భారతీయుడు' కి సీక్వెల్ గా 'భారతీయుడు 2' ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో సిద్ధార్థ్, బాబీ సింహ, సముద్రఖని లాంటి నటులు వున్నారు. కమల్ హాసన్ సేనాపతి పాత్రలో భారతీయుడుగా ఈసారి ఏమి చేశారు, శంకర్ ఎలా సినిమా తీశారు, ఈ సినిమా ఎలా వుందో తెలుసుకుందాం. చిత్ర (సిద్ధార్థ్) తన టీముతో బార్కింగ్ డాగ్స్ పేరిట ఒక యూట్యూబ్ ఛానల్ నడుపుతూ ఉంటాడు. ఇందులో అవినీతి చేస్తున్న అధికారుల గురించి తనదైన శైలిలో కార్టూన్స్ రూపంలో చూపిస్తూ చాలా పాపులర్ అవుతూ వుంటారు. అలాగే అవినీతి అధికారులను అరెస్టు చెయ్యాలని తన టీము సభ్యులతో ధర్నాలు కూడా చేస్తూ ఉంటాడు. అయితే పోలీసులు వీళ్ళని లెక్క చెయ్యకుండా పక్కన పడేస్తారు, ఒకసారి అరెస్టు చేస్తారు. ఇక చేసేది లేక ఈ అవినీతి అంతమొందాలంటే భారతీయుడు (కమల్ హాసన్) మళ్ళీ రావాలని ఒక హేష్ టాగ్ మొదలుపెట్టి వైరల్ చేస్తారు. చిత్ర స్నేహితుడు ఒకరు భారతీయుడుని తైపీ నగరంలో చూశానని చెపుతాడు. అక్కడ భారతీయుడు (కమల్ హాసన్) ఒక వ్యాపారవేత్త (గుల్షన్ గ్రోవర్) న్యూ ఇయర్ క్యాలండర్ కోసం కొంతమంది మోడల్స్ తో సముద్రంలో చిత్రీకరణ చేస్తూ ఉంటాడు. అవినీతిపరుడైన ఆ వ్యాపారవేత్తని భారతీయుడు చంపేస్తాడు. అక్కడనుండి మొదలవుతుంది అవినీతిపరులపై భారతీయుడు వేట. ఇక తాను భారతదేశం వెళ్లాల్సిన పరిస్థితి ఆసన్నమైందని చెపుతాడు. చిత్ర టీము చేసిన యూట్యూబ్ వీడియోలు అన్నిటినీ చూస్తున్నాను అని చెపుతాడు. ఇక్కడ ఇండియాలో సిబిఐ అధికారి ప్రమోద్ (బాబీ సింహ) భారతీయుడుని ఇండియా వస్తున్నాడని తెలుసుకొని విమానాశ్రయంలో కాపు కాస్తాడు. ఇక ఇక్కడ నుండి భారతీయుడు, సిబిఐ అధికారి, అవినీతిపరుల మధ్య సాగే ఆటలు ఎలా సాగుతాయి? భారతీయుడు చివరికి పోలీసుల చేతికి చిక్కుతాడా? చిత్రకి తన తండ్రి గొప్ప నిజాయితీపరుడైన విజిలెన్సు అధికారి (సముద్రఖని) అని నమ్మకం, అతను అనుకున్నట్టుగానే తండ్రి అంత నిజాయితీపరుడా? చిత్ర కుటుంబం ఎందుకు అతన్ని చీదరించుకుంది? రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్ పాత్రలు ఏంటి? ఇవన్నీ తెలుసుకోవాలంటే 'భారతీయుడు 2' చూడాల్సిందే. దర్శకుడు శంకర్ సినిమా అనగానే ప్రేక్షకుడు చాలా పెద్దగా, గొప్పగా ఆశిస్తాడు. సినిమాలో చాల గొప్ప విషయం ఉంటుందని అనుకుంటాడు. ఇంతకు ముందు అతను చేసిన సినిమాలే అందుకు నిదర్శనం, అందుకే అతని సినిమాలపై అంచనాలు పెరుగుతూ ఉంటాయి. ఈసారి 28 ఏళ్ల క్రితం తీసిన 'భారతీయుడు' సినిమాకి సీక్వెల్ గా ఇప్పుడు 'భారతీయుడు 2' తీసాడు. ముందు సినిమాలో చెప్పినట్టుగానే, ఈ సినిమాలో కూడా లంచం నేపథ్యంగా, అవినీతిపైనే యుద్ధాన్ని ప్రకటించాడు. ఇంతవరకు బాగానే వుంది. కానీ శంకర్ ఈసారి ఈ సినిమాకి ఇంకో సీక్వెల్ కూడా వుంది అని ప్రకటించేశాడు. అది 'భారతీయుడు 3' గా 2025లో వస్తోంది అని. అయితే ఇలా సీక్వెల్స్ గా తీస్తున్నామని ముందుగానే ప్రకటించడంతో శంకర్ ఈ 'భారతీయుడు 2' లో తను అనుకున్నది కొంచెం చెప్పలేకపోయాడేమో అనిపిస్తుంది. ఎందుకంటే ఇందులో చాలా పాత్రలను అసంపూర్ణంగా వదిలేశాడు. అదీ కాకుండా ఈ సినిమాలో ప్రీచింగ్ ఎక్కువయిపోయింది. 'భారతీయుడు' సినిమాలో సేనాపతి అవినీతి పరులను అంతమొందించే విధానం ప్రతి సన్నివేశం ప్రేక్షకుల్లో ఆసక్తి రేకేస్తుంది. ఆ సినిమాలో అతని కుటుంబానికి జరిగిన అన్యాయం, భావోద్వేగాలు ఉంటాయి. కానీ ఇక్కడ ఈ 'భారతీయుడు 2' కి వచ్చేసరికి మాత్రం యాక్షన్ కి బదులు, భారతీయుడు చెప్పే సోది ఎక్కువయిపోయింది. అది కొంచెం ప్రేక్షకులకి అసహనంగా ఉంటుంది. దానికితోడు సినిమా మూడు గంటల నిడివి ఉండటం కూడా ఆ అసహనం ఎక్కువవడానికి తోడవుతుంది. భావోద్వేగాలు కనిపించవు, సినిమాలో రాబోయే సన్నివేశాలని ప్రేక్షకుడు ముందుగానే ఊహించేవిధంగా ఉంటడం వలన ఆసక్తి తగ్గిపోతుంది. సినిమా మొదలవడం బాగానే మొదలుపెట్టారు, హెల్త్ ఇష్యూ, ఎడ్యుకేషన్ విభాగాల్లో అవినీతి వలన ఎంతమంది ప్రాణాలు కోల్పోతున్నారు అనే విషయాలు బాగా చెప్పారు. కానీ భారతీయుడు వచ్చి ఈ అవినీతి పరులని ఎలా సమాజానికి చూపిస్తాడు, ఎలా వాళ్ళని దోషిగా నిలబెడతారు అని ప్రేక్షకులు ఎదురు చూసస్తూ వుంటారు, కానీ దర్శకుడు ఆ సన్నివేశాలన్నీ చాలా చప్పగా తీసేశాడు. ముందుగా చెప్పినట్టుగా ప్రీచింగ్ తో పాటు, చాలా సన్నివేశాలని సాగదీశాడు కూడా. శంకర్ సినిమా అనగానే ప్రేక్షకుడు ఒక గొప్పదైన సన్నివేశాలు ఆశిస్తాడు, కానీ సినిమాలో ఎక్కడా అవి కనిపించవు. రెండో సగంలో ఒకటి రెండు భావోద్వేగ సన్నివేశాలు తప్పితే అంత ఆకట్టుకునే సన్నివేశాలు లేవనే చెప్పాలి. 28 ఏళ్ల క్రితం 'భారతీయుడు' సినిమా తీశాడు అంటే అది అప్పుడు ఒక ట్రెండ్ సెట్టర్ అయింది. లంచంగొండితనంపై ఆ సినిమా అప్పట్లో సంచలనం అయింది. అయితే శంకర్ అదే లంచం, అదే అవినీతిపై ఇప్పుడు పెద్ద స్కేల్ లో చెప్పాలని అనుకున్నాడు, కానీ పూర్తిగా విఫలం అయ్యాడు అనే చెప్పాలి. దానికితోడు చాలా సన్నివేశాలు మరీ సినిమాటిక్ గా అనిపించాయి. ఎక్కడా సహజత్వం కనిపించదు. శంకర్ సినిమాలో వుండే అద్భుతమైన ఛాయాగ్రహణం, సంగీతం ఈ సినిమాలో లోపించాయి. అవన్నీ మామూలుగా వున్నాయి. రెండో సగంలో వచ్చే ఆ ఛేజింగ్ సన్నివేశం మరీ సాగదీసేశాడు. వెరసి శంకర్ 'భారతీయుడు 2' ఒక మామూలు సినిమా అయిపొయింది. ఈ సినిమా చూసి ఆందోళన పడాల్సింది ప్రేక్షకులతో పాటు, ఇంకొక నిర్మాత అయిన దిల్ రాజు. ఎందుకంటే అతను శంకర్ తో 'గేమ్ చెంజర్' అనే సినిమా చేస్తున్నారు. అది కూడా లంచగొండితనం, అవినీతిపైనే పోరాటం. ఈ సినిమా చూశాక సగటు సినిమా ప్రేక్షకుడికి ఆ సినిమా ఎలా వుండబోతోంది అనే ఆందోళన మొదలైంది. ఇక నటీనటుల విషయానికి వస్తే కమల్ హాసన్ వివిధ రూపాల్లో వైవిధ్యంగా కనపడతారు. అతని గొంతు రకరకాలుగా వుంది. కొన్ని సార్లు సూటయింది, కొన్నిసార్లు ఏదోలా వుంది. సిద్ధార్థ్ ఒక యూట్యూబర్ పాత్రలో మంచి నటన కనపరిచాడు. రెండో సగంలో అమ్మ పోయినప్పుడు చేసే సన్నివేశంలో బాగా చేసాడు. రకుల్ ప్రీత్ సింగ్ పాత్ర అంతగా లేదు. ప్రియా భవానీ శంకర్ తన పాత్రకి తగ్గట్టుగా చేసింది. బాబీ సింహా సిబిఐ అధికారిగా బాగున్నాడు. సముద్రఖని పాత్రలో కొత్తదనం లేదు. ఎస్.జె.సూర్య కేవలం రెండు మూడు సన్నివేశాలకు పరిమితం. జాకిర్ హుస్సేన్, పీయూష్ మిశ్రా ఇంకా చాలామంది నటీనటులు కనపడతారు, అందరూ తమ పాత్రల పరితది మేరకి చేశారు. చివరగా, 'భారతీయుడు 2' సినిమా శంకర్ సినిమాలపై పెంచుకున్న అంచనాలకి తగినట్టుగా లేకపోవటం కొంచెం నిరాశ పరుస్తుంది. 'భారతీయుడు' సినిమా అనేది ఒక సంచలనం అప్పట్లో, అది ఆలా వదిలేసి శంకర్ వేరే కథని సినిమాగా చేస్తే బాగుండేదేమో, కానీ అదే సినిమాకి సీక్వెల్ గా తీసి, ఇందులో కథని మరీ సినిమాటిక్ గా తీసేసి చూపించేసాడు. మళ్ళీ దీనికి మూడో పార్టు కూడాను. రెండో పార్టు చూశాక, మూడు పార్టు కూడానా అని ప్రేక్షకుడు పెదవి విరుస్తూ బయటకి వస్తాడు. శంకర్ తన మేజిక్ టచ్ కోల్పోయారా అని అనిపిస్తుంది ఈ సినిమా చూసి, మరి తెలుగు ప్రేక్షకుల్లో ఆందోళన ఏంటంటే, శంకర్ రామ్ చరణ్ తో చేస్తున్న 'గేమ్ చెంజర్' పరిస్థితి ఎలా ఉంటుందో? చూడాలి మరి!

# కేసు వెనక్కి తీసుకుంటే 5 కోట్లు..



రాజ్ తరుణ్ అతని మాజీ ప్రియురాలు లావణ్య వివాదంలో మరో కీలక విషయాన్ని లాయర్ కళ్యాణ్ దిలీప్ సుంకర ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టారు. సెలబ్రెటీ లాయర్ నుంచి మెసేజ్ లు పెట్టిస్తున్నారని, కేసు వెనక్కి తీసుకుంటే 5 కోట్లు ఇస్తానని రాజ్ తరుణ్ ఆఫర్ చేశాడంటూ కళ్యాణ్ దిలీప్ సుంకర బయటపెట్టారు. వాట్సాప్ లో తనకొచ్చిన మెసేజ్ ని చూపించారు. అలాగే ముంబై నుంచి మాల్వీ మల్హోత్రాకి సంబందించిన మనుషులం అంటూ బెదిరింపులకి పాల్పడుతున్నారని కళ్యాణ్ దిలీప్ సుంకర తెలియజేశారు. ఆర్ధికంగా, మానసికంగా, శారీరకంగా హింసించి నలిపేస్తుంటే ఎవరైనా తిరగబడతారని, ఈ క్రమంలో బూతులు మాట్లాడితే దానిని చూపించి లావణ్యని తప్పుగా చిత్రీకరిస్తున్నారని కళ్యాణ్ దిలీప్ సుంకర తెలిపారు. నీ విక్టిమ్ కార్డు ఎండ్ అయిపోయిందని ఒక లాయర్ తనకి మెసేజ్ చేశాడంటూ లావణ్య ఇంటర్వ్యూలో పేర్కొంది. అలాగే ఫోన్ లు చేసి బెదిరిస్తున్నారని, తెలిపింది. మెయింటెనెన్స్ కోసం తన గోల్డ్ మొత్తం అమ్ముకున్నానని లావణ్య తెలియజేసింది. మీడియాలో ఉన్న కొంతమంది లావణ్య గురించి చాలా తక్కువ చేసి మాట్లాడుతున్నారని, అసలు ఏమీ తెలియకుండా, కనీసం కంప్లైంట్ కూడా చదవకుండా లావణ్య మీద విమర్శలు చేస్తున్నారని కళ్యాణ్ దిలీప్ సుంకర ప్రశ్నించారు. బెదిరింపులకి పాల్పడుతున్న ఆ లాయర్ ఎవరో, అతని భాగోతం ఏంటో బార్ కౌన్సిల్ లో కచ్చితంగా తేల్చుకుంటా అని కళ్యాణ్ దిలీప్ అన్నారు. ఎవరో ఓ వ్యక్తి ఫోన్ చేసి లావణ్య 60 లక్షలు ఎత్తుకుపోయిందని హరాస్ చేస్తున్నారని, చట్టపరంగా తేల్చుకోమని వారికి మా వైపు నుంచి హెచ్చరించడం జరిగిందని చెప్పుకొచ్చారు. మాల్వీ మల్హోత్రా డిఫార్మేషన్ కేసులు కట్టుకున్న తమకి ఎలాంటి అభ్యంతరం లేదని, కోర్టుకి వెళ్లిన తర్వాత తమ దగ్గర ఉన్న సాక్ష్యాలు చూపిస్తామని కళ్యాణ్ దిలీప్ సుంకర తెలిపారు. మాల్వీ మల్హోత్రా కోసం ఒక ప్రొడ్యూసర్, జైల్లో ఉన్న వ్యక్తి లావణ్యకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారని ఇంటర్వ్యూలో చెప్పారు. ఇలా అన్ని రకాలుగా బెదిరింపు కాల్స్ వస్తున్నప్పుడు లావణ్య భయంతో పోలీస్ స్టేషన్ కి వెళ్లిందని కళ్యాణ్ దిలీప్ సుంకర తెలిపారు. పెళ్లి చేసుకున్న రాజ్ తరుణ్ కూడా కనీసం లావణ్యకి సపోర్ట్ గా నిలబడలేదు. మాల్వీ మల్హోత్రా గురించి ఏమైనా అంటే ఆమె అలాంటిది కాదని వెనకేసుకొస్తున్నాడు. లేదంటే తిరిగి గొడవపడుతున్నాడు. ఇప్పుడు కూడా మాల్వీ మల్హోత్రా మీద ఫిర్యాదు చేయడం వలనే రాజ్ తరుణ్ వెంటనే మీడియా ముందుకొచ్చి ఆమెకి సపోర్ట్ గా వాయిస్ రైజ్ చేసాడని తెలిపారు. కచ్చితంగా చట్టబద్ధంగా ఫైట్ చేస్తామని, ఎవరు ఎన్ని బెదిరింపులకి పాల్పడిన కోర్టులో తేల్చుకుంటామని కళ్యాణ్ దిలీప్ సుంకర ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చారు. తాను లావణ్యకి అన్యాయం జరిగిందని నమ్మి ఫైట్ చేస్తున్నానని, డబ్బులు ఆఫర్ చేస్తే అమ్ముడుపోయే వ్యక్తిని కాదంటూ కళ్యాణ్ దిలీప్ సుంకర తెలిపారు.

# అంబానీ పెళ్లిలో కళ్లన్నీ ఈ హీరోయిన్‌పైనే!



అనంత్ అంబానీ- రాధిక మర్చంట్ పెళ్లి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. జూలై 6న జరిగిన అంబానీల స్టార్-స్టడెడ్ సంగీత్ వేడుక ఇప్పటికీ వేవ్స్ క్రియేట్ చేస్తోంది. వేడుక ఇన్ సైడ్ ఫోటోలు వీడియోలను నెటిజనులు షేర్ చేస్తుంటే అవన్నీ వైరల్ గా మారుతూనే ఉన్నా. సంగీత్ వేడుకకు హాజరైన సోషల్ మీడియా పర్సనాలిటీ ఓర్హాన్ అవత్రామణి అకా ఓర్రీ జూలై 11న అనన్య పాండే, మౌని రాయ్, దిశా పటానీ వంటి కథానాయికలతో ఉన్నప్పటి కొన్ని సరదా స్నాప్స్ ని షేర్ చేసాడు. తాజాగా దిశా పటానీ స్వయంగా ఈవెంట్ నుంచి యూనిక్ ఫోటోగ్రాఫ్ ని షేర్ చేయగా అది వైరల్ గా మారింది. సంగీత్ వేడుకలో దిశా పటానీ ఎప్పటిలానే యూనిక్ లుక్ తో షో స్టాపర్ గా మారింది. ఈసారి దిశా ఎంపిక చేసుకున్న లెహంగా డిజైనర్ జాకెట్ స్టన్నర్ ఎలివేషన్ తో కట్టి పడేసాయి. బంగారం వజ్రాల ధగధగలతో ప్రత్యేకంగా డిజైన్ చేసిన క్రిస్టలైన్ స్పెషల్ డ్రెస్ లో దిశా పటానీ కళ్లు తిప్పుకోనివ్వని ట్రీట్ ఇచ్చింది. టాప్ హీరోయిన్స్ ఎందరు ఉన్నా కానీ.. ఈవెంట్ ఆద్యంతం అతిథుల కళ్లన్నీ దిశాపైనే ఫోకస్ చేసాయంటే దిశా ధగధగలు ఏ రేంజులో వర్కవుటయ్యాయో అర్థం చేసుకోవాలి. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో దూసుకెళుతున్నాయి. అనంత్-రాధికల సంగీత్ ముంబైలోని నిర్వహించగా.. వేడుకకు సల్మాన్ ఖాన్, రణబీర్ కపూర్, అలియా భట్, రణ్‌వీర్ సింగ్, దీపికా పదుకొనే, కియారా అద్వానీ, సిద్ధార్థ్ మల్హోత్రా, వరుణ్ ధావన్, జాన్వీ కపూర్, అనన్య వంటి ప్రముఖ బాలీవుడ్ తారలు హాజరయ్యారు. పాండే, ఖుషీ కపూర్, వేదంగ్ రైనా తదితరులు ఎటెండయ్యారు. నేడు (జూలై 12న) జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న విలాసవంతమైన పెళ్లి వేడుకకు బాలీవుడ్ స్టార్స్ మాత్రమే కాకుండా ప్రపంచ ప్రముఖులు కూడా హాజరయ్యారు. అమితాబ్ బచ్చన్, షారూఖ్ ఖాన్, అమీర్ ఖాన్, ప్రియాంక చోప్రా జోనాస్, ఐశ్వర్య రాయ్ బచ్చన్, కిమ్ కర్దాషియాన్, ఖోలే కర్దాషియాన్, ఇవాంకా ట్రంప్, బిల్ గేట్స్, హిల్లరీ క్లింటన్, మార్క్ జుకర్‌బర్గ్ సహా ఎందరో దిగ్గజాలు ఈ పెళ్లికి అటెండయ్యారు. జూలై 13న పెళ్లి తర్వాత శుభ్ ఆశీర్వాద్ వేడుక .. జూలై 14న రిసెప్షన్ ఉంటుంది. రిసెప్షన్‌లో అడెలె, డ్రేక్ ప్రదర్శన ఇవ్వనున్నారు. డైలీ మెయిల్ ప్రకారం.. అంబానీ కుటుంబం ఈ జంట వివాహ వేడుకల కోసం 320 మిలియన్లు ఖర్చు చేసింది. ప్రీవెడ్డింగ్ వేడుకల కోసం మరో ఇంత పెద్ద మొత్తాన్ని ఇప్పటికే ఖర్చు చేసారు. ఓవరాల్ గా పెళ్లి వేడుకలు ముగిసేప్పటికి మొత్తం భారతీయ కరెన్సీలో సుమారు రూ.5000 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు.

# దివి బ్యాక్ పోజ్.. క్లీన్ బౌల్డ్ అవ్వాల్సిందే..



తెలుగమ్మాయి, బిగ్ బాస్ బ్యూటీ దివికి ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. సోషల్ మీడియాలో ఆమె గ్లామర్ షోకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసిన బ్యూటీ.. సినిమాల్లోకి మెల్లగా ఎంట్రీ ఇచ్చింది. పలు చిత్రాల్లో చిన్న చిన్న రోల్స్ చేసింది. సూపర్ స్టార్ మహేష్ బాబు.. మహర్షి మూవీతో ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చేసింది. అదే సమయంలో బిగ్ బాస్ రియాలిటీ షోలో పాల్గొనే ఛాన్స్ దక్కించుకుంది. ఓ రేంజ్ లో ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. తన అందంతో అందరినీ ఫ్లాట్ చేసింది. టాస్కులను అద్భుతంగా కంప్లీట్ చేసి.. చాలా మందికి ఫేవరెట్ కంటెస్టెంట్ గా మారిపోయింది. టైటిల్ గెలుచుకోలేకపోయినా.. బుల్లితెర ప్రియుల మనసులు మాత్రం గెలుచుకుంది అమ్మడు. బిగ్ బాస్ తర్వాత వరుస ఆఫర్లను అందుకుంది. వివిధ సినిమాలు, వెబ్ సిరీసుల్లో నటించి మెప్పించింది. లంబసింగి మూవీతో హీరోయిన్ గా మారింది. ప్రస్తుతం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప-2 మూవీలో మంచి స్కోప్ ఉన్న రోల్ ను చేస్తోంది దివి. దాంతోపాటు నందమూరి బాలకృష్ణ, బాబీ కాంబోలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా యాక్ట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సినిమాలతో బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటోంది బ్యూటీ. ఎప్పటికప్పుడు తన ఫ్యాన్స్ ను పలకరిస్తుంటోంది. కొత్త కొత్త పిక్స్ షేర్ చేసి ట్రెండింగ్ లో నిలుస్తుంటోంది దివి. స్టార్ హీరోయిన్లకు సమానంగా అందంతో అలరిస్తుంటోంది. అల్ట్రా స్టైలిష్ లుక్స్ తో ఫిదా చేస్తుంటోంది. జిమ్ వేర్ తోపాటు ట్రెడిషనల్ లుక్ లో పిక్స్ దిగి పోస్ట్ చేస్తుంటోంది. దివి జిమ్ వేర్ పిక్స్ కు వేరే లెవల్ లో ఫ్యాన్స్ ఉన్న విషయం తెలిసిందే. రీసెంట్ గా మరోసారి జిమ్ వేర్ లో దిగిన పిక్స్ ను షేర్ చేసింది. మంచి నేచర్ లో పింక్ కలర్ ఔట్ ఫిట్ లో తీసుకున్న ఫోటోలను పోస్ట్ చేసింది. పొద్దుపొద్దున్నే యాక్షన్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. పొడుగు కాళ్ల సుందరి.. కొత్త పిక్స్ లో అదిరిపోయింది. బ్యాక్ పోజుతో అందరినీ ఫ్లాట్ చేస్తోంది. తన నడుముతో మైండ్ బ్లాక్ చేస్తోంది. సన్నని చిరునవ్వుతో మాయ చేస్తోంది. ప్రస్తుతం దివి పిక్స్.. నెట్టంట వైరల్ గా మారాయి. కిర్రాక్ దివి అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. హీట్ పుట్టించిందని అంటున్నారు. దివి పోజులకు, లుక్స్ కు ఎవరైనా సింపుల్ గా క్లీన్ బౌల్డ్ అవ్వడం పక్కా అని చెబుతున్నారు.

# చూపు తిప్పనివ్వని అందాల చందమామ



టాలీవుడ్ ప్రేక్షకులకు అందాల చందమామగా సుపరిచితురాలు అయిన కాజల్ అగర్వాల్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా ఏళ్లు అవుతున్నా కూడా ఇంకా కూడా బిజీ బిజీగా సినిమాలు చేస్తూనే ఉంది. ఆ మధ్య పెళ్లి మరియు బిడ్డకు జన్మనివ్వడం వల్ల కాస్త గ్యాప్ తీసుకున్న కాజల్ అగర్వాల్ మళ్లీ బిజీ అయ్యింది. ఇటీవలే పవర్ ఫుల్ పాత్ర సత్యభామ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఫలితంతో సంబంధం లేకుండా సినిమాలు ఎంపిక చేసుకుంటూ మరికొన్ని లేడీ ఓరియంటెడ్ సినిమాలతో రెడీ అవుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ కాజల్ అగర్వాల్ సొంతం అంటూ ఫ్యాన్స్ అంటూ ఉంటారు. తాజాగా ఆమె షేర్ చేసిన ఈ ఫోటోలు ఆ విషయానికి ప్రత్యక్ష సాక్ష్యం అన్నట్లుగా నిలుస్తున్నాయి అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సాధారణంగా ముద్దుగుమ్మలు నడుము అందం చూపించడం లేదంటే స్కిన్ షో చేయడం వంటివి చేస్తేనే సోషల్ మీడియాలో వైరల్ అవుతారు. కాజల్ అగర్వాల్ మాత్రం ఈ పిక్స్ లో కేవలం కంటి చూపుతో కట్టిపడేస్తుంది. ఆకట్టుకునే అందం తో పాటు, ఆమె హావభావాలు భలే ఉన్నాయి అన్నట్టుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. చూపు తిప్పనివ్వని అందం కాజల్ అగర్వాల్ సొంతం అంటూ ఈ ఫోటోలకు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు అవ్వబోతున్నా కూడా కాజల్ అగర్వాల్ అదే అందంతో పాటు అదే కాన్ఫిడెన్స్ తో సినిమాలు చేయడంను సినీ విశ్లేషకులు కూడా అభినందిస్తున్నారు. మరో పదేళ్ల పాటు ఇండస్ట్రీలో కాజల్ అగర్వాల్ సినిమాలు చేయాలని, చేస్తుందనే అభిప్రాయం ను పలువురు వ్యక్తం చేస్తున్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణ - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, జూలై-12: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధుల వ్యాప్తినీ అడ్డుకట్ట వేయవచ్చుని, పారిశుధ్య నిర్వహణను అత్యధిక ప్రాధాన్యతతో స్థానిక సంస్థలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు నమోదు కావడానికి గల కారణాలు, సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీలలో చేపట్టిన చర్యలు మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధర్మారం మండలం పత్తిపాక, సుల్తానాబాద్ మండలంలోని కొత్తూరులో డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యల గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో నమోదైన డెంగ్యూ కేసుల నివారణ చర్యలకు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు. డెంగ్యూ కేసులు గుర్తించిన ఇంటి పరిసర ప్రాంతాల్లో వెంటనే ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణలో అలసత్వం ఉంటే ఎక్కువ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పారిశుధ్య పనులు ఆశించిన స్థాయిలో జరగటం లేదని, అనేక ప్రాంతాల్లో రోడ్డుపై నీరు నిల్వ ఉండటంగమనించామని అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఫాగింగ్ రెగ్యులర్ గా చేయాలని, వర్షం పడిన తర్వాత నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, దోమలు పెరగకుండా ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పారిశుధ్య నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించాలని, నీరు నిల్వ ఉండటం ద్వారా దోమలు పెరిగి వ్యాధిగ్రస్తులు అవుతారనే అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లతో సమన్వయం చేసుకొని ప్రజలకు పారిశుధ్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో, పట్టణాలలో నీరు నిల్వ అధికంగా ఉండే వల్నరబుల్ ప్రాంతాలను గుర్తించి అక్కడ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ అధికారులు ప్రతి రోజు నిర్వహించే నీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని, ముఖ్యంగా టెయిల్ ఎండ్ ప్రాంతాలలో సరఫరా చేసే నీటిని తప్పనిసరిగా పరీక్షించాలని కలెక్టర్ సూచించారు. మండలాల పరిధిలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, సంక్షేమ హాస్టల్ లను నేరుగా తనిఖీ చేసి పరిసరాలు పరిశుభ్రం చేయాలని, నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, వంట చేసే ప్రాంతాలలో పాటించాల్సిన జాగ్రత్తలు గురించి వివరించాలని, ఫుడ్ పాయిజనింగ్, సీజనల్ వ్యాధులు వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మండల పంచాయతీ అధికారులను ఆదేశించారు. ప్రతి శుక్రవారం గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, పట్టణాలలో వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో ఉదయం 7 గంటలకు పర్యటిస్తూ డ్రై డే నిర్వహించా లని, కనీసం 50 శాతం ఆ రోజు కవర్ చేయాలని ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎం, మొదలగు సిబ్బంది పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్లాస్టిక్, చెత్త అధికంగా ఉండటానికి వీలు లేదని, జిల్లాలో ఉన్న డ్రెయిన్ లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని అన్నారు. సెగ్రిగేషన్ షెడ్ పూర్తి స్థాయిలో వినియోగం లోకి తీసుకుని రావాలని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులను సూచించారు. జిల్లాలో ఉన్న ట్రాక్టర్, ట్రై సైకిళ్లు, ఇతర వాహనాల ద్వారా ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరగాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంపై కలెక్టర్ సమీక్షిస్తూ, గ్రామాలలో మొక్కల పెంపకం లక్ష్యాలు, ఎక్కడ నాటుతున్నారు, అవెన్యూ ప్లాంటేషన్ మొక్కల లెక్క పక్కాగా ఉండాలని, అవెన్యూ ప్లాంటేషన్ లో మీటర్నర కంటే ఎత్తైన మొక్కలను ప్లాంటేషన్ చేయాలని అన్నారు. ప్రతి మండలంలో 2 నుంచి 5 ఎకరాల ఓపెన్ స్థలాలలో మొక్కలు నాటాలని, మొక్కలు నాటే ముందు, ఆ మొక్కలు నాటిన తర్వాత ఫోటోలు తీయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జెడ్పీ సి.ఈ.ఓ. నరేందర్, ఎంపిడీఓలు, ప్రత్యేక అధికారులు, వైద్య అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల తక్షణమే స్పందించాలి




వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ శుక్రవారం రోజున తనిఖీ చేసి పోలీసు స్టేషన్ పరిసరాలు,రికార్డుల నిర్వహణ,విధులలో భాగంగా మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డ్సను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సైబర్ మోసలపై, మాధకద్రవ్యాల పట్ల జరుగు అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24 గంటలు గస్తీ నిర్వహించాలన్నారు.స్టేషన్ పరిధిలో సైబర్ మోసాల గురించి, గంజాయి వలన కలుగు అనర్ధాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పట్టణ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు,సిబ్బంది కృషి చేయాలని,అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి శాంతిభద్రతలు అదుపులో ఉంచాలని సూచించారు. రోడ్ ప్రమాదాల కొరకు స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీ చేపట్టాలన్నారు. స్టేషన్ పరిధిలోని ప్రజలకి మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ ,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనార్ధల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

# 'రాహుల్ దమ్ముంటే ఓయూలో తిరగగలవా?



హైదరాబాద్ జూలై 12 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : బీజేపీ కార్యవర్గ సమావేశంలో గురువారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ 3వ సారి మోదీ ప్రభుత్వానికి అవకాశమిచ్చిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సంజయ్ "బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నిరుద్యోగం అంటువ్యాధిలా వ్యాపిస్తోందంటూ మాట్లాడుతున్న రాహుల్ గాంధీకి నేను సవాల్ చేస్తున్నా... మీ పార్టీయే తెలంగాణలో అధికారంలో ఉంది కదా... ఉస్మానియా యూనివర్శిటీలో తిరిగే దమ్ముందా?" అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ చేసిన మోసాలను గుర్తించి బీజేపీకి 8 ఎంపీ సీట్లు అందించి తెలంగాణలో బీజేపీయే ప్రత్యామ్నాయం అని తీర్పునిచ్చిన తెలంగాణ ప్రజలకు ఇదే నా సెల్యూట్"అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కార్యవర్గ సమావేశానికి వచ్చిన వారితో కలిసి లేచి నిలబడి 'తెలంగాణ ప్రజలకు సెల్యూట్' చేశారు.. ఈరోజు శంషాబాద్ సమీపంలోని మల్లికా కన్వెన్షన్ లో జరిగిన బీజేపీ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశంలో బండి సంజయ్ 3వ సారి మోదీ ప్రభుత్వానికి అవకాశమిచ్చిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు. తెలంగాణ ప్రజలకు, బీజేపీకి విడదీయరాని బంధముంది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో లక్ష్మణ్ ఆధ్వర్యంలో 4 ఎంపీ సీట్లను అందించారు. మొన్నటి ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు, 8 ఎమ్మెల్యే సీట్లు అందించి కాంగ్రెస్ కు బీజేపీయే ప్రత్యామ్నాయం అని నిరూపించారు. ఎన్ని కష్టాలు, నష్టాలు వచ్చినా అన్నింటినీ భరిస్తూ, తెగిస్తూ పోరాడుతున్నందునే బీజేపీపట్ల తెలంగాణ ప్రజలకు నమ్మకం ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను చూసి మోసపోయారని తెలుసుకున్న ప్రజలు 8 ఎంపీ సీట్లు గెలిపించి మోదీకి పట్టం కట్టారు. ఎంపీ ఎన్నికల్లో జవాన్ ను అడిగినా, మహిళలను అడిగినా, చివరకు సామన్య ప్రజలను ఎవరిని అడిగినా 'మోదీ'యే మాకు గ్యారంటీ అని చెబుతున్నారు.. వార్డు మెంబర్ నుండి ఇతర పార్టీల ప్రజా ప్రతినిధులు కూడా మోదీయే గ్యారంటీ అని చెబుతూ బీజేపీకి ఓటేశారు. మోదీ ప్రభుత్వం మళ్లీ వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తారని, రాజ్యాంగాన్ని మారుస్తారని కాంగ్రెస్ విష ప్రచారం చేసినా ప్రజలు నమ్మలేదు. ఈ దేశానికి గ్యారంటీ మోదీయేనని నిరూపించారు. మోదీ స్పూర్తితో తెలంగాణలోనూ రామరాజ్యం రావాలని ప్రజలు భావిస్తున్నారు. బీజేపీ కార్యకర్తలు చేసిన పోరాటాలు మరువలేనివి. ఎన్ని కేసులు ఎదురైనా తెగించి కొట్లాడారు. పోలింగ్ బూత్ స్థాయి కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి మోదీ సంక్షేమ పథకాలను, విజయాలను వివరించి పనిచేశారు. కార్యకర్తల కష్టార్జితంతోనే బీజేపీ అధికారంలోకి వచ్చింది. కార్యకర్తలు తమ భుజంపై కాషాయ జెండాను మోశారు. వారందరికీ నా సెల్యూట్ తెలంగాణలో కాంగ్రెస్ లేదంటే బీఆర్ఎస్ మాత్రమే అధికారంలో ఉండాలని ఆ రెండు పార్టీలు కుట్ర చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నాయి. ఈ దేశం సుభిక్షంగా ఉండాలంటే... ఈ దేశ ప్రజల బతుకులు బాగుపడాలంటే మోదీయే ప్రధానిగా ఉండాలని బీజేపీకి ఓటేశారు.. ఈసారి తెలంగాణలోనూ అధికారంలోకి రాబోయేది బీజేపీ మాత్రమేనని ఘంటాపథంగా చెబుతున్నా. కాంగ్రెస్ 6 గ్యారంటీల పేరుతో దారుణంగా మోసం చింది.

# నాణ్యమైన త్రాగునీరు సరఫరాకు పకడ్బంది చర్యలు - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ధర్మారం, జూలై-12: మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ఫిల్టర్ హౌస్ పరిధిలో జనావాసాలకు నాణ్యమైన త్రాగునీరు సరఫరాకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారంలోని మిషన్ భగీరథ 10 ఎం.ఎల్.డి నీటి శుద్ధి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ధర్మారం 10 ఎం.ఎల్.డి నీటి శుద్ధి కేంద్రం ద్వారా త్రాగునీరు అందుతున్న జనావాసాల వివరాలు, త్రాగు నీటి సరఫరా చర్యలు, నీటి శుద్ధి ప్రక్రియ, నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షల నిర్వహణ వంటి అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి గ్రామానికి, జనావాసానికి అవసరమైన మేర శుద్ధి చేసిన త్రాగునీరు సరఫరా పకడ్బందీగా జరగాలని అన్నారు. త్రాగునీటి సరఫరా కోసం ఎక్కడైనా అత్యవసరంగా చేపట్టాల్సిన పనులు ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. గ్రామాలకు సరఫరా చేసే త్రాగునీటి నాణ్యత అంశంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి రోజూ గ్రామాలలో సరఫరా చేసే త్రాగునీరు నాణ్యతను ల్యాబ్ లో పరీక్షించి రిపోర్ట్ రికార్డు చేయాలని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలలు తనిఖీ చేసి, అక్కడ అవసరాల మేర నీరు సరఫరా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు బోనాల మహోత్సవంలో చల్మెడ



వేములవాడ జులై 12 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : వేములవాడ పట్టణంలోని పడమటి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బోనాలు శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు ఆధ్వర్యంలో జరుగగా ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై బోనాల మహోత్సవంలో పాల్గొన్నారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, వేములవాడ పట్టణ కౌన్సిలర్లు నరాల శేఖర్, సీనియర్ నాయకులు నీలం శేఖర్, మాదాడి గజానంద రావు, వాసాల శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా విధివిధానాలపై అధికారులకు పలు సూచనలు చేసిన సీఎం.



హైదరాబాద్ జూలై 12 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న అనధికారిక హోర్డింగ్స్, ఫ్లెక్సీలు తొలగింపు, అపరాధ రుసుము వసూలు బాధ్యత హైడ్రాకు బదలాయించాలి. జోన్ల విభజనలో పోలీస్ స్టేషన్ పరిధులు, అసెంబ్లీ నియోజకవర్గ పరిధులు పూర్తిగా ఒకే జోన్ లో వచ్చేలా జాగ్రత్త వహించాలి. నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల విషయంలో నిబంధనలు కఠినతరం చేసేలా అధ్యయనం చేయండి. హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, మున్సిపల్ విభాగాల మధ్య ఎప్పటికప్పుడు సమన్వయం ఉండేలా చూడాలి. ఒక బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలి. అవసరమైతే ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించండి. అసెంబ్లీ సమావేశాల్లోగా పూర్తిస్థాయి విధివిధానాలు రూపొందించండి.

# ఈ నెల 16న కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం



హైదరాబాద్ జూలై 12 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : నెల 16న కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం పాల్గొననున్న పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొంటారు ఈ సమావేశంలో..ప్రజాపాలన, ధరణి, వ్యవసాయం, ఆరోగ్యశాఖ, వన మహోత్సవం, మహిళ శక్తి, విద్యాశాఖ, శాంతిభద్రతలు, డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంపై చర్చ

# తెలంగాణలోఈ నెల 15 నుంచి అమ్మ మాట- అంగన్వాడీ బాట



తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి, హైదరాబాద్:జులై 12 : తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి 'అమ్మ మాట- అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలుస్తుంది. తెలం గాణలో రెండున్నరేళ్లు దాటిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లోని ప్రీప్రైమరీ పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం కొత్తగా ప్రీప్రై మరీ సిలబస్ను సిద్ధం చేసింది. చిన్నారుల్ని గుర్తించి ఈ ప్రీప్రైమరీ పాఠశాలల్లో చేర్పించేందుకు ఈ నెల 15 నుంచి 20 వరకు అమ్మ మాట- అంగన్వాడీ బాట పేరిట ప్రత్యేక కార్యక్రమం చేపడుతోంది. ఈ కార్యక్రమం చివరిరోజున సామూహిక అక్షరాభ్యా సాలు నిర్వహించనుంది..

# అందుబాటులో ఉండి సేవలందించాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



గంభీరావుపేట/ సిరిసిల్ల ముస్తాబాద్,జూలై 12 : వైద్యులు అందుబాటులో ఉండి.. సేవలందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేటలోని సీ.హెచ్.సీని శుక్రవారం ఉదయం ఆకస్మికంగాహా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, ఐపీ, లేబర్ రూం, ఫార్మసీ, ల్యాబ్, టాయిలెట్స్, ప్రహరీ, జనరేటర్, డ్రైనేజీ పరిశీలించి, వైద్యులు, అధికారులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? ఇంకా కావాల్సిన వసతుల పై ఆరాతీశారు. ఆయా పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ముస్తాబాద్, పోత్గల్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పీ.ఏ.సీ.ఎస్. లలో ఈ - పాస్ యంత్రాలను, నిల్వ ఉన్న యూరియా స్టాక్ ను పరిశీలించారు. ఎరువులు ఎంత ధరకు విక్రయిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తగా స్టాక్ ఉండాలని ఆదేశించారు. పీ.ఏ.సీ.ఎస్. పరిశీలన అనంతరం కలెక్టర్ తన వాహనంలో వెళ్తుండగా ఒక పాపతో మహిళ వాహనానికి అడ్డుగా వచ్చారు. దీంతో కలెక్టర్ వాహనం నుంచి వెంటనే దిగి ఆమె వివరాలు అడిగారు.తన తన పాపకు తీవ్రమైన జ్వరం వచ్చిందని అలాగే ఫిట్స్ కూడా ఉన్నాయని సహాయం అందించాలని వేడుకోగా, స్పందించిన కలెక్టర్ వెంటనే సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలోకి తరలించారు. అక్కడే కొద్ది సమయం ఉండి వైద్యులతో మాట్లాడారు. పాపకు మెరుగైన వైద్యం అందించాలని వారికి సూచించారు పాప జ్వరం, ఫిట్స్ తో బాధపడుతుందని వైద్యులు తెలిపారు. సకాలంలో కలెక్టర్ మానవతా దృక్పథంతో సకాలంలో స్పందించడంతో పాపకు ప్రాణా పాయం తప్పింది. ఈ పర్యటన లో డీ.సీ.హెచ్.ఎస్. మురళీధర్ రావు, డాక్టర్లు శ్రీనివాస్, సిందూజ, నర్సులు, సిబ్బంది,జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, పీఏసీఎస్ సిబ్బంది, రైతులుతదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.